RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 71 శనివారం 25 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## ప్రైవేటు ట్రావెల్స్‌కి మంత్రి పొన్నం హెచ్చరిక

- త్వరలో మూడు రాష్ట్రాల మంత్రులు భేటీ!
- బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి
- విచారణకు ఆదేశించినట్లు వెల్లడి
- ప్రైవేటు ట్రావెల్స్‌కు హెచ్చరికలు పంపిన మంత్రి పొన్నం
- వాహనాలు వేగ నియంత్రణ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం
- బస్సు ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి పొన్నం హామీ
- హైదరాబాద్ నుంచి బెటింగ్, ఇతర రాష్ట్రాల్లో ప్రవేశానికి సంబంధించిన టైమింగ్, నియమనిబంధనలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మంత్రి పొన్నం



బస్సులో ప్రయాణికులు ధైర్యంతో స్వేచ్ఛగా ప్రయాణం చేస్తున్నప్పుడు వారి భద్రత, సామాజిక బాధ్యత ఆయా యాజమాన్యాలపై ఉంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బస్సుల భద్రత, ఫిట్‌నెస్ తదితర నియమనిబంధనలను పాటించకుంటే వారిపై రవాణాశాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ప్రైవేటు ట్రావెల్స్‌ను హెచ్చరించారు. కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రైవేటు ట్రావెల్ బస్సుల మధ్య ఇటీవల అనారోగ్యకర పోటీ ఉందని, దాన్ని త్వరలోనే నివారిస్తామని పేర్కొన్నారు.

**ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు :** కర్నూలు బస్సు ప్రమాద దుర్ఘటనపై మంత్రి పొన్నం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన - మిగతా 2 లో

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- ఏఐసీసీ కార్యాలయంలో కీలక సమావేశం
- సమావేశానికి హాజరు కానున్న మహేశ్ కుమార్ గౌడ్, భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి
- డీసీసీ అధ్యక్షుల నియామకంపై చర్చించనున్న నేతలు
- రెండు రోజుల పాటు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఒక కీలక సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి - మిగతా 2 లో

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల బరిలో 58 మంది అభ్యర్థులు




- నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పోలింగ్
- 58 మంది పోటీ పడుతున్నట్లు తెలిపిన రిటర్నింగ్ అధికారి
- నామినేషన్లు ఉపసంహరించుకున్న 23 మంది

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

- ఈ నెల 27 నాటికి తుపాను
- శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం
- సోమవారం నాటికి మరరింత బలపడి తుపానుగా రూపాంతరం
- మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్డీఎంఏ సూచన
- తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీస్తాయని వెల్లడి




## కర్నూలు బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ విచారం

- పరిహారం ప్రకటన
- కర్నూలు జిల్లాలో వోల్వో బస్సుకు మంటలు.. 20 మంది మృతి
- ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ప్రధాని పరిహారం
- క్షతగాత్రులకు రూ. 50 వేల ఆర్థిక సాయం ప్రకటన
- సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం ఆదేశం



ఏపీలోని కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు వోల్వో బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఈ విషాద ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేయడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం ప్రకటించారు.సుమారు 40 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి - మిగతా 2 లో

## కాలిపోయిన కావేరి బస్సును లాగుతూ బోల్తాపడిన క్రేన్




- డ్రైవర్ కు గాయాలు
- కర్నూలు జిల్లాలో మరో ప్రమాదం
- కాలిపోయిన కావేరి బస్సును తొలగిస్తుండగా ఘటన
- అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తాపడిన భారీ క్రేన్
- ఈ ప్రమాదంలో క్రేన్ డ్రైవర్‌కు గాయాలు
- వెంటనే ఆసుపత్రికి తరలించిన అధికారులు
- బస్సు ప్రమాదంలో 19 మంది మృతి

## బస్సు ప్రమాదంపై 16 బృందాలతో దర్యాప్తు

- హెూం మంత్రి అనిత
- కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం
- మృతులకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షలు నష్టపరిహారం ప్రకటన
- 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నవాళ్లు, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నారు
- 23 మంది పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు, ఇద్దరు డ్రైవర్లు మొత్తం 27 మంది ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు



కర్నూలులో బస్సు ప్రమాదం జరగడం భాదాకరమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ 44 మంది ప్రయాణిస్తున్న బస్సు అగ్ని ప్రమాదానికి గురైందని తెలిపారు. ఈ ప్రమాదంలో 17 మంచి పెద్దవారు, ఇద్దరు చిన్న పిల్లలు మృతి చెందారని తెలిపారు. అలానే మృతుల్లో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఉన్నారని అన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని, చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని - మిగతా 2 లో

## కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం

### 19 మంది సజీవ దహనం

- కర్నూలు జిల్లాలో కాలిబూడిదైన ప్రైవేటు బస్సు
- కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం
- బైక్‌ను ఢీకొట్టడంతోనే ప్రమాదం
- కర్నూలు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు దగ్ధం
- బైక్ ఢీకొట్టడంతో చెలరేగిన భారీ మంటలు
- పలువురు హైదరాబాద్ ప్రయాణికుల ఫోన్లు స్విచ్ ఆఫ్
- ప్రమాదానికి గురైన బస్సుపై గతంలో రాష్ డ్రైవింగ్ చలాన్లు
- నిద్రమత్తులో నుంచి తేరుకున్న ప్రయాణికుల్లో చాలా మంది ఏం జరుగుతోందో తెలుసుకునేలోపే పరిస్థితి చేయి దాటిపోయింది



కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని విషాదంలో ముంచింది. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ ప్రైవేట్ బస్సును (నంబర్ DD01 N 9490) బైక్ ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టాయి. ప్రయాణికులు గాఢనిద్రలో ఉండటంతో తేరుకునేలోపే బస్సు దగ్ధమైపోయింది.బస్సులో 43 మంది ప్రయాణికులు: డీఐజీ కోయ ప్రవీణ్ వివరాల ప్రకారం బస్సులో మొత్తం 43 మంది ఉన్నారు. అందులో 41 మంది ప్రయాణికులు, ఇద్దరు డ్రైవర్లు. 41 మంది ప్రయాణికుల్లో 39 మంది పెద్దలు, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వీరిలో 10 మంది మహిళలు. ఇప్పటివరకు బస్సులో నుంచి 19 మృతదేహాలు ఫోరెన్సిక్ బృందం వెలికితీసింది. వీరి గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. సురక్షితంగా ఉన్న 19 మందిని గుర్తించామని, వీరిలో పలువురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.ప్రమాదం ఎలా జరిగింది: హైదరాబాద్ నుంచి రాత్రి 10.30 గంటలకు బయలుదేరిన బస్సు తెల్లవారుజామున 3.30 ప్రాంతంలో చిన్నటేకూరు సమీపంలో బైక్ ఢీకొట్టింది. బైక్ పూర్తిగా బస్సు కిందకు వెళ్లిపోయిందని కర్నూలు కలెక్టర్ సిరి తెలిపారు. ఢీకొట్టిన వెంటనే మంటలు చెలరేగి క్రమంగా బస్సు మొత్తానికి వ్యాపించాయి. డీజిల్ ట్యాంక్ దెబ్బతినకపోయినా, ముందు భాగంలో మంటలు తీవ్రంగా చెలరేగినట్లు డీఐజీ తెలిపారు. - మిగతా 2 లో

## ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది

- రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- పెట్టుబడిదారులకు మూడు ప్రధాన కారణాలు వివరించిన మంత్రి
- ప్రాజెక్టులు మీవి కావు.. మనవి అంటూ పెట్టుబడిదారులకు భరోసా
- గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని వెల్లడి
- ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామన్న లోకేశ్
- నవంబర్‌లో విశాఖలో పార్టనర్‌షిప్ సమ్మిట్.. హాజరు కావాలని ఆహ్వానం




ఆంధ్రప్రదేశ్‌కు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల నిరంతర కృషి దాగి ఉందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ (ఏఐబీసీ), సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ఏపీని పెట్టుబడులకు గమ్యస్థానంగా ఎందుకు ఎంచుకోవాలో వివరించారు.

- మిగతా 2 లో

# సంపాదకీయం

## సంకట స్థితిలో యూరప్



తీరికూర్చుని ఉక్రెయిన్ ద్వారా రష్యాను రెచ్చగొట్టి అనవసర యుద్ధానికి కారణమైన యూరప్ దేశాలకు రెండేళ్లు గడిచాక ఆ ఊబి నుంచి గౌరవప్రదంగా బయటపడే మార్గం తెలియటం లేదు. ఎప్పుడేం మాట్లాడతారో, ఎలాంటి ప్రతిపాదన తెస్తారో తెలియని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భేటీ అయ్యాక జరిగిన పరిణామాలతో ఆ దేశాలకు ఎటూ పాలుబోవటం లేదు. ట్రంప్ తాజా ప్రతిపాదన ప్రకారం రష్యా, ఉక్రెయిన్‌లు రెండూ పరస్పరం తలపడుతున్న ప్రాంతం వద్ద వెంటనే యుద్ధం నిలిపివేయాలి. ఆ తర్వాత ఎవరికి వారు విజయం తమదేనని ప్రకటించుకోవచ్చు. దీనర్థం ఏమంటే... తమ భూభాగంలో ఇంతవరకూ రష్యా చొచ్చుకువచ్చి ఆక్రమించిన డోన్బాస్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ మరిచిపోవాలి. ఆ తర్వాత కావాలనుకుంటే రెండు దేశాలూ చర్చించుకుని ఇతరేతర అంశాలపై అంగీకారానికి రావొచ్చు.జెలెన్‌స్కీకి ట్రంప్ వద్ద భంగపాటు ఎదురుకావటం ఇది మొదటిసారి కాదు. ఆయన అధ్యక్షుడైన కొన్నాళ్లకే వైట్‌హౌస్‌కు వెళ్లినప్పుడు అంతర్జాతీయ చానెళ్ల సాక్షిగా ట్రంప్ 'ప్రపంచ కోర్టు' నడిపారు. జెలెన్‌స్కీపై నిప్పులు చెరిగారు. తన ఆత్మగౌరవం కాపాడుకోవటానికి ప్రయత్నించిన ప్రతిసారీ ఆయనకు రెట్టింపు చీవాట్లు పడ్డాయి. చివరకు ట్రంప్ ఇవ్వదల్చుకున్న విందును కూడా బహిష్కరించి వెనుదిరగాల్సి వచ్చింది. అటుపై ఏం జరిగిందో ఏమో... నేతలిద్దరూ సఖ్యంగా కనబడ్డారు.ఉక్రెయిన్ అడిగిన సాయమల్లా చేస్తానని హామీ ఇవ్వటమేకాక రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను దారికితెస్తానని చెప్పారు. గత నెలలో కూడా ట్రంప్... జెలెన్‌స్కీకి పెద్ద వాగ్దానాలే చేశారు. పెను విధ్వంసాన్ని సృష్టించగల తోమహాక్ క్రూయిజ్ క్షిపణులు అందిస్తామని, వాటి సాయంతో కోల్పోయిన భూభాగాన్ని వెనక్కితీసుకోవటంతోపాటు మరింత ముందుకు చొచ్చుకుపోయి రష్యా భూభాగాన్ని ఆక్రమించవచ్చంటూ అభయం ఇచ్చారు. వీటిని నమ్మబట్టే గంపెడంత ఆశతో జెలెన్‌స్కీ మొన్న వాషింగ్టన్ వెళ్లారు. కానీ జరిగింది వేరు. తోమహాక్ ఇవ్వలేనని తేల్చి చెప్పారు.ట్రంప్ తాజా వైఖరి మారదన్న గ్యారెంటీ ఏమీ లేదు. కానీ ఇప్పటికైతే ఇది సరైనది. ఎందుకంటే సోవియెట్ యూనియన్ 15 దేశాలుగా విడిపోయి ప్రధాన భూభాగం రష్యాగా మిగలటంతో ప్రచ్ఛన్నయుద్ధ దశ ముగిసింది. నాటి సోవియెట్ అధ్యక్షుడు గోర్బచెవ్ తమ ఆధ్వర్యంలోని 'వార్సా' కూటమి రద్దయిందని ప్రకటించారు. 'నాటో'లో చేరడానికి సంసిద్ధత తెలిపారు.ఆ రోజుతో నాటో కూటమికి ప్రాతిపదిక లేకుండా పోయింది. దాన్ని రద్దుచేయాలి. కానీ అమెరికా, యూరప్ దేశాలు అందుకు అంగీకరించలేదు. నాటో విస్తరణ ఉండబోదనీ, కొత్తగా ఎవరినీ చేర్చుకోబోమనీ హామీ ఇచ్చాయి. జరిగిందంతా ఇందుకు విరుద్ధం. గత వార్సా కూటమిలోని పది దేశాలను చేర్చుకున్నాయి. ఈ నాటకంలో ఉక్రెయిన్ చివరి పావు.తోమహాక్ సాయంతో మాస్కోతో సహా రష్యా నగరాలన్నిటినీ ధ్వంసం చేయొచ్చు. దాని ప్రయోగానికి అమెరికా బలగాలు రంగంలోకి దిగుతాయి. కానీ ఆ తర్వాత? అది రష్యా - నాటో ఘర్షణగా మారుతుంది. పుతిన్ రెచ్చిపోయి తన పంతం నెరవేర్చుకోవటానికి అణ్వస్త్ర ప్రయోగానికి తెగించే ప్రమాదం ఉంటుంది. ఇది వెనువెంటనే యూరప్‌నూ, ఆపై అమెరికానూ... చివరకు ప్రపంచ దేశాలన్నిటినీ వినాశనం వైపు నెడుతుంది. దీనివల్ల ఒరిగేదేమిటి? నిజానికి, నాటోను అడ్డంపెట్టుకుని అమెరికా జూదమాడుతోంది.గత అమెరికా అధ్యక్షులంతా యూరప్ దేశాలను రష్యాపై ఉసిగొల్పటం, సమస్య జటిలమైనప్పుడు ట్రాక్%-%2 దౌత్యం ద్వారా రష్యాను చల్లబరచటం ఒక కళగా అభివృద్ధి చేసుకున్నారు. బైడెన్ వరకూ అది సజావుగా సాగింది. కానీ ట్రంప్‌కు దానిపై ఏ మేరకు అవగాహన ఉందన్నది ప్రశ్నార్థకం. ఒకవేళ తెలిసినా దాన్ని ట్రంప్ గుట్టుచప్పుడు కాకుండా చేయగలరన్న నమ్మకం లేదు. ఇన్నాళ్లూ అమెరికాతో అంటకాగి పొరుగునున్న రష్యాతో సొంతంగా దౌత్యం నెరపటం తెలియని యూరప్‌కు తగిన శాస్తి జరిగింది. ఇప్పటికైనా ఉక్రెయిన్‌ను వెనక్కులాగి, ట్రంప్ తాజా ప్రతిపాదన బాగుందని కీర్తిస్తే ఈ లంపటం నుంచి బయటపడటం ఆ దేశాలకు తేలిక. ఇంకా శ్రుతి మించితే మొదటికే మోసం వస్తుంది.

# ఘోర బస్సు ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి** - బస్సును ఢీకొన్న పల్సర్ బైక్ కర్నూలు ప్రజానగర్‌కు చెందిన శంకర్‌ది అని, ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు వెల్లడించారు. బైక్ ఢీకొట్టిన తర్వాత బస్సు దాదాపు 300 మీటర్లు లాక్కెళ్లినట్లు తెలిపారు.

**కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం**

12 మంది బయటపడ్డారు: ప్రమాద సమయంలో అత్యవసర ద్వారం పగలగొట్టి 12 మంది బయటపడగలిగారు. వీరిని సమీపంలోని కర్నూలు ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, హారిక, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం, రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నారు.డ్రైవర్ పరారీలో, మరో డ్రైవర్ అదుపులో: ప్రమాదానికి గురైన బస్సులో ప్రధాన డ్రైవర్ కనిపించడం లేదని డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. మరో డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బస్సు డ్రైవర్లు శివనారాయణ, లక్ష్మయ్యలుగా గుర్తించారు. ఘటనపై పూర్తి దర్యాప్తు కొనసాగుతోంది.ప్రయాణికుల జాబితా వెలువడింది: బస్సులో ఉన్నవారిలో అశ్విన్‌రెడ్డి (36), జి.ధాత్రి (27), కీర్తి (30), పంకజ్ (28), యువన్ శంకర్‌రాజు (22), తరుణ్ (27), ఆకాశ్ (31), గిరిరావు (48), బున సాయి (33), గణేశ్ (30), జయంత్ పుష్వాహా (27), పిల్వామిన్ బేబి (64), కిశోర్ కుమార్ (41), రమేష్, అనూష, మహ్మద్ ఖైజర్, దీపక్ కుమార్, నవీన్‌కుమార్, ప్రశాంత్, సత్యనారాయణ, మేఘనాథ్, వేణు గుండ, చరిత్, చందన మంగ, సంధ్యారాణి మంగ, గ్లోరియా ఎల్లెస శ్యామ్, సూర్య, హారిక, శ్రీహర్ష, శివ, శ్రీనివాసరెడ్డి, సుబ్రహ్మణ్యం, అశోక్, రామారెడ్డి, ఉమాపతి,



అమృత్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

**కుటుంబం దుర్మరణం :** నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లికి చెందిన గొల్ల రమేష్ (35), ఆయన భార్య అనూష (30), పిల్లలు మన్విత (10), మనీష్ (12) మృతిచెందినట్లు వారి బంధువులు తెలిపారు. ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికుడు ఆకాష్ మాట్లాడుతూ, "ఒక్కసారిగా పెద్ద శబ్దం వినిపించింది. హఠాత్తుగా లేచి చూడగా బస్సు ముందుభాగంలో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. వెంటనే అద్దం పగలగొట్టి బయటకు దూకాను. నాతో పాటు మరో ఇద్దరు బయటపడ్డారు" అని వివరించారు. ఆయన పెయింట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు.సూరారంలో ఎక్కిన ఇద్దరు ప్రయాణికులలో ఒకరు సురక్షితం: రాత్రి సూరారంలో బస్సు ఎక్కిన గుణసాయి (33), ప్రశాంత్ (32)లో గుణసాయి కిటికీ ద్వారా దూకి ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. అయితే ప్రశాంత్ ఫోన్ ఎత్తకపోవడంతో ఆయన మృతి చెందినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు: కర్నూలు కలెక్టర్ సిరి ఆధ్వర్యంలో అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా పరిపాలన తరఫున పలు కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు.

కలెక్టరేట్ కంట్రోల్ రూమ్: 08518-277305
కర్నూలు ప్రభుత్వాస్పత్రి: 9121101059
ఘటనాస్థలిలో హెల్ప్‌లైన్: 9121101061
పోలీస్ కంట్రోల్ రూమ్: 9121101075
జనరల్ ఆస్పత్రి హెల్ప్‌డెస్క్: 9494609814, 9052951010

సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి: ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎంకు అధికారులు వివరాలు అందజేశారు. వెంటనే సీఎస్, ఉన్నతాధికారులతో మాట్లాడి పరిస్థితులను సమీక్షించారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఘటనాస్థలికి ఉన్నతాధికారులను పంపించాలని కూడా ఆదేశించారు.

**దర్యాప్తు కొనసాగుతోంది:** ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోలీసులు, రవాణాశాఖ సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఈ ఘోర బస్సు ప్రమాదం రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. సజీవదహనమయిన ప్రయాణికుల మరణం అందరినీ కలచివేస్తోంది.

# కర్నూలు బస్సు ప్రమాదంపై 16 బృందాలతో దర్యాప్తు

**మొదటిపేజీ తరువాయి** - మంత్రి అనిత అన్నారు.నిందితులు అందరిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు మంత్రి తెలిపారు. బస్సుకు ఆలిండియా పర్మిట్, ఫిట్‌నెస్ పత్రాలు ఉన్నాయని అన్నారు. ఇకపై ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని, అలానే ప్రమాద ఘటనపై ఉన్నతస్థాయి కమిటీ వేస్తామని తెలిపారు. ఉన్నతస్థాయి కమిటీలో పోలీసు, రవాణా, రెవెన్యూశాఖ అధికారులు ఉంటారని వివరించారు. రాత్రి ప్రయాణించే ప్రైవేట్ బస్సుల్లో మంటలు అంటుకునే పదార్థాలు ఎక్కువ ఉంటాయని వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించిందని ఇంకా సీఎం, డీజీపీ, ఉన్నతాధికారులంతా వెంటనే వివరాలు ఆరా తీశారని మంత్రి అన్నారు.39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నవాళ్లు, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఉన్నారు. 23 మంది పెద్దవాళ్లు, ఇద్దరు పిల్లలు, ఇద్దరు డ్రైవర్లు మొత్తం 27 మంది ఈ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. వారిలో 9 మందికి ప్రస్తుతం వైద్యం జరుగుతోంది. పెద్దవాళ్లు, పిల్లలతో కలిపి మొత్తం 19 మంది మృతి చెందారు. ఇందులో ఆరుగురు ఏపీకి చెందినవారు ఉండగా, తెలంగాణ నుంచి ఆరుగురు, ఒడిశా నుంచి ఒకరు, బిహార్ నుంచి ఒకరు, తమిళనాడు నుంచి ఇద్దరు, మరో ఇద్దరు కర్ణాటకు నుంచి ఉన్నారు. వీరు కాక ఒక గుర్తుతెలియని మృతదేహం ఉంది.

**భవిష్యత్తులో జరగకుండా చర్యలు:** రాత్రి సమయంలో ప్రమాదం జరగడంతో ఎక్కువ ప్రాణ నష్టం జరిగిందని, ఇకపై ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు. మృతి చెందిన వారిలో ఏపీకి చెందిన మృతులకు 5 లక్షల రూపాయలు, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలు నష్టపరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని మంత్రి అనిత తెలిపారు. ఈ సమావేశంలో డిజీపీ హరీష్ గుప్తా పాల్గొన్నారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ: బస్సు నడిపిన డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్



తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అయితే అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడని అసలు ఏం జరిగిందో అనే దానిపై విచారణ జరుగుతోందని అని ఎస్పీ వివరించారు.

# ఏపీకి గూగుల్ రాక వెనుక 13 నెలల శ్రమ ఉంది

**మొదటిపేజీ తరువాయి** - **పెట్టుబడులకు మూడు ప్రధాన కారణాలు**

ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి మూడు ముఖ్య కారణాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. "మొదటిది, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రూపంలో అనుభవజ్ఞుడైన, దార్శనిక నాయకత్వం ఉంది. భారీ ప్రాజెక్టులను ఎలా తీసుకురావాలో ఆయనకు బాగా తెలుసు. దీనికి తోడు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా మెండుగా ఉంది. రెండో కారణం, మేం ఒక స్టార్టప్ స్టేట్ మాదిరిగా దృఢ సంకల్పంతో పనిచేస్తాం. ఒకసారి మాతో చేతులు కలిపితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రాజెక్టు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం. నిర్దేశించిన సమయం కంటే ముందే పూర్తిచేయడమే మా లక్ష్యం. మూడోది, మాది జాతీయ దృక్పథం ఉన్న ప్రాంతీయ పార్టీ. దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూనే, రాష్ట్రానికి మేలు చేకూర్చేలా జాతీయ విధానాలను ప్రభావితం చేస్తాం" అని వివరించారు.

**గూగుల్, ఆర్సెలర్ మిట్టల్ ఉదాహరణలు**

గూగుల్ ప్రాజెక్టు కోసం తాము పడిన శ్రమను లోకేశ్ గుర్తుచేశారు. "గూగుల్ డేటా హబ్ వెనుక 13 నెలల నిరంతర శ్రమ ఉంది. నేను స్వయంగా వారిని ప్రాజెక్టు స్థలానికి తీసుకెళ్లాను. వారి కార్యాలయానికి వెళ్లి ఏపీని ఎందుకు ఎంచుకోవాలో వివరించాను. వారు కోరిన విధానపరమైన మార్పుల కోసం ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లతో మాట్లాడి మార్పులు చేయించాం" అని తెలిపారు. కేవలం ఒక జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అయిన ఆర్సెలర్ మిట్టల్ ప్రాజెక్టును ఏపీకి తీసుకొచ్చామని, నవంబర్‌లో దీనికి శంకుస్థాపన చేయనున్నామని చెప్పారు.

**16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు**

గత 16 నెలల్లో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని లోకేశ్ స్పష్టం చేశారు. "ప్రస్తుతం 180 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లడమే మా లక్ష్యం. ఆటోమోటివ్, ఫార్మా, ఎలక్ట్రానిక్స్ సహా 15 రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాం. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉంది, త్వరలోనే మొదటి స్థానానికి చేరుకుంటాం" అని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు హాజరై, రాష్ట్రంలోని అవకాశాలను పరిశీలించాలని పెట్టుబడిదారులను ఆయన ఆహ్వానించారు.

## కర్నూలు బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ విచారం

**మొదటిపేజీ తరువాయి** - బెంగళూరు వెళుతున్న వోల్వో బస్సు, కర్నూలు జిల్లా కల్లూరు మండలం ఉల్లిందకొండ సమీపంలో ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే బస్సులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు బస్సు మొత్తాన్ని చుట్టుముట్టడంతో ప్రయాణికులు హాహాకారాలు చేశారు. ఈ దుర్ఘటనలో 20 మంది అగ్నికి ఆహుతయ్యారు. అప్రమత్తమైన సుమారు 19 మంది ప్రయాణికులు బస్సు అత్యవసర ద్వారం పగలగొట్టుకుని బయటపడటంతో స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడ్డారు.

**ప్రధాని మోదీ దిగ్భ్రాంతి**

ఈ దుర్ఘటనపై ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. "కర్నూలు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరం. ఈ కష్ట సమయంలో బాధితుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ప్రధాని కార్యాలయం (పీఎంఓ) ఎక్స్ వేదికగా పేర్కొంది. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

## కాలిపోయిన కావేరి బస్సును లాగుతూ బోల్తాపడిన క్రేన్

**మొదటిపేజీ తరువాయి** - కర్నూలు జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపిన కావేరి బస్సు ప్రమాద స్థలంలో మరో ఘటన చోటుచేసుకుంది. కాలిపోయిన బస్సును రోడ్డు పైనుంచి తొలగిస్తుండగా, దానిని లాగుతున్న క్రేన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో క్రేన్ డ్రైవర్‌కు గాయాలయ్యాయి.వివరాల్లోకి వెళితే, చిన్నటేకూరు వద్ద దగ్ధమైన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును రోడ్డు పక్కకు తరలించేందుకు అధికారులు శుక్రవారం చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో బస్సును క్రేన్‌తో లాగుతుండగా, బరువు కారణంగా క్రేన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. దీంతో రోడ్డు పక్కకు ఒరిగిపోయి బోల్తాపడింది. ఈ ఘటనలో గాయపడిన డ్రైవర్‌ను వెంటనే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం పోలీసులు ఘటనాస్థలి వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్నారు. బోల్తాపడిన క్రేన్‌ను, బస్సును అక్కడి నుంచి తొలగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.గతరాత్రి కావేరి బస్సు ఒక బైక్‌ను ఢీకొట్టడంతో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన సంగతి తెలిసిందే. ఆ ఘోర దుర్ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ఇప్పుడు అదే బస్సును తొలగిస్తుండగా మరో ప్రమాదం జరగడం స్థానికంగా కలకలం రేపింది.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల బరిలో 58 మంది అభ్యర్థులు

**మొదటిపేజీ తరువాయి** - జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లు రిటర్నింగ్ అధికారి సాయిరాం ప్రకటించారు. మొత్తం 211 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, 81 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వారిలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు, పలువురు స్వతంత్రులు కలిపి మొత్తం 23 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా, 58 మంది పోటీలో ఉన్నట్లు ఆర్వో వెల్లడించారు.ఇంతమంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే మొదటిసారి. గతంలో 2009 ఎన్నికల్లో 13 మంది, 2014లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది, 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది పోటీ చేశారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈసారి పోటీలో ప్రధాన పార్టీలతో పాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలో ఉన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్‌కి మంత్రి పొన్నం హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి** -

నేపథ్యంలో ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. ఈ ప్రమాదంపై అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు తదితర చర్యలు చేపడతామని తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో త్వరలో తెలంగాణ, ఏపీ, కర్ణాటక మంత్రుల సమావేశం నిర్వహిస్తామని, బస్సుల్లో భద్రతా చర్యలపై పలు నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. ఓవర్ స్పీడ్ నియంత్రణకు ఒక కమిటీ వేస్తామని చెప్పారు. బస్సు ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు వచ్చాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. వాహనాలు వేగ నియంత్రణ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. బస్సుల ప్రమాణాలపై రవాణాశాఖ చెక్‌పోస్టులు పెడితే తెలంగాణ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందని ఆరోపణలు చేస్తున్నారని, వాటిని తీసేస్తేనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ప్రమాదం జరిగిన బస్సు వేరే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ చేసుకొని హైదరాబాద్, బెంగళూరులో తిరుగుతోందని చెప్పారు."బస్సుల్లో భద్రతా చర్యలపై నిర్ణయాలు తీసుకుంటాం. బస్సుల ఓవర్ స్పీడ్ నియంత్రణకు కమిటీ వేస్తాం. ప్రైవేట్ ట్రావెల్స్ మధ్య అనారోగ్యకర పోటీ ఉంది, దాన్ని నివారిస్తాం. పూర్తి వివరాలు వచ్చాక ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందిస్తాం. ప్రైవేట్ బస్సుల వేగనియంత్రణకు చర్యలు తీసుకుంటాం. తెలంగాణ, ఏపీ, కర్ణాటక మంత్రుల సమావేశం నిర్వహిస్తాం. "బస్సుల మధ్య అనారోగ్యకరమైన పోటీ : తాను వేధించాలని చూడలేదని, ప్రజల ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రభుత్వం చేసే యాక్షన్ ప్లాన్ అని ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలను మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. వాస్తవానికి హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేవారు ప్రైవేటు ట్రావెల్స్‌లో వెళితే వేగంగా వెళ్లవచ్చని ప్రయాణాలు చేస్తున్నారని చెప్పారు. బస్సులు అర్ధరాత్రి బయలుదేరడం అక్కడికి ఉదయంలోపు చేరుకునేటువంటి పోటీ ప్రైవేటు ట్రావెల్స్ మధ్య నెలకొందన్నారు.

**తిరుమల ఘాట్ రోడ్డుపై ప్రవేశాల మాదిరిగా టైమింగ్స్ :** వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి ఔటింగ్, ఇతర రాష్ట్రాల్లో ప్రవేశానికి సంబంధించిన టైమింగ్, నియమనిబంధనలు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని మంత్రి పొన్నం తెలిపారు. తిరుమలలో ఘాట్ రోడ్డు ఎక్కాలంటే ఉన్నటువంటి నియమని బంధనలు మాదిరిగా రూల్స్ తెచ్చేందుకు ఏపీ, తెలంగాణ, కర్ణాటక రవాణాశాఖ అధికారులతో మాట్లాడి నిబంధనలు తీసుకువస్తామని చెప్పారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



**మొదటిపేజీ తరువాయి** - ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్తగా మరో అల్పపీడనం ఏర్పడింది. ఇది వేగంగా బలపడుతోందని, రానున్న 72 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.శుక్రవారం ఉదయం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో కేంద్రీకృతమై ఉన్న ఈ అల్పపీడనం, పశ్చిమ-వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోంది. ఇది మరింత బలపడి అక్టోబర్ 25 నాటికి వాయుగుండంగా, అక్టోబర్ 26 నాటికి తీవ్ర వాయుగుండంగా మారనుందని ఐఎండీ తెలిపింది. అక్టోబర్ 27 ఉదయానికి నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో ఇది తుపానుగా రూపాంతరం చెందే అవకాశం ఉందని స్పష్టం చేసింది.ఈ తుపాను ప్రభావంపై ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ కీలక వివరాలు వెల్లడించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో శుక్ర, శనివారాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఆదివారం భారీ నుంచి అతి భారీ వర్షాలు, సోమవారం అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు సురక్షితంగా ఇళ్లలోనే ఉండాలని సూచించారు.తీరం వెంబడి బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉన్నందున మత్స్యకారులు ఎట్టిపరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లరాదని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**మొదటిపేజీ తరువాయి** - రేవంత్ రెడ్డితో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు.తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో డీసీసీ అధ్యక్షుల ఎంపికను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ మేరకు తెలంగాణకు 22 మంది పరిశీలకులను నియమించింది. ఒత్తిళ్లకు తావులేకుండా నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఏఐసీసీ సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జిలుగా నియమించింది.ఈ నెలాఖరు వరకు డీసీసీ అధ్యక్షులను నియమించనున్నారు. డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆయా జిల్లాల్లో భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. కాగా, ముఖ్యమంత్రి రెండు రోజుల పాటు ఢిల్లీలో ఉండనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 25-10 - 2025

## తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా,దీకోండి,కవిత నియామకం..



**తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, గౌరవనీయులు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క కు హృదయపూర్వక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను. కవితక్క నాపై ఉంచిన నమ్మకానికి, విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆమె ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర జాగృతి %వీదీజ% రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమించబడినందుకు గర్వంగా భావిస్తున్నాను. .దీకోండి,కవిత అన్నారు. జాగృతి ఆశయాల సాధనలో భాగస్వామ్యమవుతూ, సమాజ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇస్తున్నాను. జై కవితక్క

## రాజన్న ఆలయ 36 రోజుల హుండీ ఆదాయం రూ.2 కోట్ల,19 లక్షల,35 వేల,165రూపాయలు.

మిశ్రమ బంగారం: 124 గ్రాముల 500 మిల్లీ గ్రాములు

మిశ్రమ వెండి: 10 కిలోల 500 గ్రాములు



**వేములవాడ, అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి ఎల్ రమాదేవి , ఏసీ కార్యాలయ పరిశీలకులు ఎం రాజమౌళి, ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ మరియు హెూమ్ గార్డు అవుట్సోర్సింగ్ సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు రాజరాజేశ్వర సేవాసమితి పాల్గొన్నారు.

## నేరెళ్ల లోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

మెనూ ప్రకారం భోజనం పెట్టాలి







**రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించి, వివిధ ఉద్యోగాల్లో, ఉన్నతమైన స్థానాల్లో స్థిరపడి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ పిలుపునిచ్చారు. నేరెళ్లలోని తెలంగాణ బాలికల గురుకుల విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, ఎవరైనా సెలవులో ఉన్నారా అని ఆరా తీశారు. సెలవుల వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. కిచెన్ లో మెనూ చార్ట్ ను పరిశీలించి, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే వివరాలను సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. విద్యార్థుల వసతి గదులు పరిశీలించి, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి విద్యార్థిని నిత్యం విద్యను అభ్యసిస్తూ ఉత్తమ ప్రతిభ కనబర్చి టీచర్, లాయర్, ఇంజనీర్, డాక్టర్, తదితర రంగాల్లో స్థిరపడాలని, ఆర్థికంగా స్వతంత్రత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానాలకు ఎదిగితే తమ ప్రాంతంలోని మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తారని స్పష్టం చేశారు. మెనూ లో అందించే పోషకాహారం ఖచ్చితంగా తినాలని సూచించారు. కష్టంగా కాకుండా ఇష్టపడి చదివితే మీరు నిర్దేశించుకున్న లక్ష్యం ఎంత పెద్దదైనా అది సాధించడానికి, ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సులభతరం అవుతుందని, ఈ విషయాన్ని గ్రహించి చదవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీలో తహశీల్దార్ జయంత్, ప్రిన్సిపాల్ రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మఇళ్లు ప్రజల గృహకలల సాకారం

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** వేములవాడ రూరల్ మండలం పోచెట్టిపల్లి అర్బన్ మండలం గుర్రవాని పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ వేడుకలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొని లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు ఇవే కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న కుటుంబాలకు నూతన వస్త్రాలు అందజేస్తూ, ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోళ్లు ఎప్పటికప్పుడు చేయాలి

వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలి

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్

మల్లాపూర్ లో కొనుగోలు కేంద్రం తనిఖీ



**తంగళ్ళపల్లి, అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 17 తేమ శాతం ఉన్న ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ ఆదేశించారు. తంగళ్లపల్లి మండలంలోని మల్లాపూర్ లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ శు క్రవారం తనిఖీ చేశారు. కంద్రంలో ధాన్యం కుప్పలు పరిశీలించారు. ఇప్పటి దాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం వచ్చింది ఎంత కొనుగోలు చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరీమా అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 గా నిర్ణయించిందని తెలిపారు. వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని, టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. గన్ని సంచులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి







**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 24:- తెలంగాణ సేన:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణ పురం మండలం, సర్వేల్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఐకేపీ, పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, సంస్థాన్ నారాయణపురం ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, గుజ్జ పిఏసిఎస్ చైర్మన్ దొడ యాదిరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం మండలం లోని తదితర గ్రామాలకు సంబంధించి నటు వంటి ఐకెపి సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ నిబంధనల మేరకు సన్న ధాన్యానికి (ఏ గ్రేడ్) క్వింటాకు రూ. 2,389,దొడ్డు రకం ధాన్యానికి (సీ గ్రేడ్) రూ.2,369 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని, ఐకేపీ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ధాన్యం బస్తా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం డిప్యూటి ఎమ్మార్వో పాండు, సీఈవో మార్త శ్రీకాంత్ రెడ్డి, సర్వేల్ జిపిఓ గ్రామపంచాయతీ పుండరీకం, పిఏసిఎస్ డైరెక్టర్లు దొడ నర్సిరెడ్డి, ఎర్ర శ్రీశైలం, మల్లె మంజుల, కొర్ర బిక్కు, గుత్త శ్రీధర్ రేడ్డి, సుర్వి తిరుపతయ్య, పగిళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చిలుక రాజు రాజు, శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి మాజీ ఆలయ చైర్మన్ వెనుముల జగన్ రెడ్డి, శ్రీశ్రీశ్రీ నాగేంద్ర ప్రాచీన శివాలయ మాజీ చైర్మన్ వర్ధం నాగార్జున్, ఉప్పలపల్లి బాలు, పల్లె పుష్ప రెడ్డి, వీరమల్ల వెంకటయ్య గౌడ్, పగిళ్ల పరమేష్, చిలువేరు స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాబులు నింపుతలేరు... కానీ తమ జేబులు నింపుకుంటున్నారు కాంగ్రెసోళ్లు..!







**తెలంగాణ సేన న్యూస్:** హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో మాజీ మంత్రి, తన్నీరు హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెస్ నేతలు, ప్రజలతో చేసిన హామీలను మరిచి కమీషన్లు, వసూళ్లతో బిజీగా ఉన్నారని ఆయన విమర్శించారు."పంపకాల్లో తేడాలు వచ్చి, ముఖ్యమంత్రి - మంత్రులు ఒకరితో ఒకరు కొట్లాడుకుంటున్నారు. ఇవ్వాళ రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో నిరుద్యోగ యువత గమనించాలి," అని హరీష్ రావు పిలుపునిచ్చారు.అలాగే ఆయన మాట్లాడుతూ,"నిరుద్యోగ యువతకు ఇప్పుడు ఒకే అవకాశం ఉంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలి. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మోసం చేసిన వారే. వాళ్లకు ప్రజల శక్తి ఏంటో చూపించే సమయం ఇది," అని అన్నారు.హరీష్ రావు వ్యాఖ్యలతో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి పెరిగిన నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా.మారాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, బీ,ఆర్,ఎస్వీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య ,అశోక్,బీసీ అధ్యక్షుడు వెంకటేష్ విద్యార్థి విభాగం వినయ్ విప్లవ్ ,తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో గాయపడిన రైతులను పరామర్శించిన చల్మెడ



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** కోనరావుపేట మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన దాదాపు 18 మంది పత్తి రైతులు పని నిమిత్తం కనగర్తి-సుద్దాల గ్రామాల మధ్య ఉన్న చేనులోకి వెళ్ళగా తేనెటీగలు ఒకేసారి దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. వెంటనే విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సిరిసిల్ల ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులకు ఆయన సూచించారు. వారి వెంట మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అరుణ రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సీనియర్ నాయకులు చంద్రయ్య, మంతెన సంతోష్, లక్ష్మణ్, మహేందర్, శివతేజ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాజ్యాధికారి పార్టీని బలోపేతం చేయాలి

ఉమ్మడి జిల్లా ఇంచార్జీద కొమ్ము ప్రవీణ్ రాజ్



**ముధోల్: 24అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా బలపేతం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి జిల్లా ఇంచార్జి కొమ్ము ప్రవీణ్ రాజ్ అన్నారు. శు క్రవారం టిఎస్జీవోస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యకర్తలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కార్యకర్తలకు ప్రజలకు పార్టీపై నమ్మకం పెంచడం ద్వారానే పార్టీని బలోపేతం చేయవచ్చని అన్నారు. పార్టీని అన్ని విధాలుగా బలోపేతం చేయడం కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, విజయాలను ప్రజలకు చేరవేయాలని, రానున్న ఎన్నికల కోసం పార్టీ విస్తీర్ణం సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సగంమోహన్ దాస్, గైని సాయి మోహన్, గణేష్ తోర్తి , పల్లికొండ నరసింహులు, సుతారి శంకర్, జనతా నరసయ్య, మల్లేశ్వర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక



**ముధోల్: అక్టోబర్ 24:తెలంగాణ సేన న్యూస్. :** ముధోల్ :మండలంలోని గన్నోరా గ్రామంలో మండల బిసి జెఎసి ఉపాధ్యక్షుడు ఎస్.కిష్టయ్య ఆధ్వర్యంలో గ్రామ బీసీ జేఏసీ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ జెఎసి గ్రామ కమిటీ అధ్యక్షులు అప్పల రాజశేఖర్, ఉపాధ్యక్షులు గజిగిరి దేవన్న, కోశాధికారి బోయి భోజన్న , సెక్రటరీ డి.రాజేష్ ఉపాధ్యక్షులు గణేష్ సహా కారర్యదర్శి పి. రాజు, సలహా దారులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు శుక్రవారం ఒక్క ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన నిరుపేదలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఎన్టీఆర్ నగర్ కి చెందిన ప్రభుత్వ భూమిలా ఇండ్లు లేని (ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ దళితులు) దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం (డిబిఆర్పి ) వారి ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం వేశారు. ఈ సందర్భంగా %ణదీఞా% వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ.గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ గుర్రపు రమాదేవి బైరుభవానిలకు ఎలాంటి పట్టా కాయితాలు లేకున్నా మాపై కేసులు పెట్టిన కోట్ల చుట్టూ తిరుగుకుంటూ ప్రభుత్వం తోనే నిరంతరం కొట్లాడుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు ఇప్పటికైనా అట్టి ప్రభుత్వభూమిని సర్వే చేసి గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు పట్టాలు ఇవ్వాలని మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమములో ఇలిగేటి భాస్కరు అల్లం రాజక్క కొలిపాక వెంకన్న కల్తి వీరస్వామి పడిగే నాగేశ్వరరావు గణిపాక అశోక్ భాగవత సక్రు తెప్ప విజయ పథిగే రాజేష్ కారం వాసన గడ్డం శరత్ ఎండి రజియా తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం సందర్భంగా వేములవాడ భీమేశ్వరాలయానికి భక్తుల జాతర





**వేములవాడ, అక్టోబర్ 24 (తెలంగాణ సేన) :** కార్తీక మాసం పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీ భీమేశ్వరాలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ పవిత్ర మాసం విశిష్టతను దృష్టిలో ఉంచుకుని భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్ని రకాల ఆర్జిత సేవలు ఘనంగా నిర్వహించారు. అనేక మంది భక్తులు కోడె మొక్కులను స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో కోడె మొక్కులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఆలయ అధికారులు భారీ భక్త జనసమూహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు చేశారు.

## విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలి

ముధోల్ సీఐ మల్లేష్





**ముధోల్:24అక్టోబర్(తెలంగాణ సేన న్యూస్) :** విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలని ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముధోల్ లోని కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, విధి ని ర్వహణలో పోలీసులు చేస్తున్న సేవ లపై విద్యార్థులకు సీఐ తెలియజేశా రు. పోలీసులు వినియోగించే ఆయు ధాలు, నేరం జరిగిన స మయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఏలా నమోదు చేయాలని విద్యార్థుల కు క్లుప్తంగా తెలియజేశా రు. అనంతరం సీఐ మాట్లాడుతూ సమా జం శాంతి యుతంగా కొనసాగాలంటే పోలీస్ తన విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేయాలని అన్నారు. విద్యార్థులకు డయల్ 100, సైబర్ మోసాలు,డ్ర గ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బిట్ల పెర్సీస్,గంగాధర్, రిసర్వ్ ఇన్స్ పెక్టర్ రమేష్, రిసర్వ్ సబ్ ఇన్స్ పెక్టర్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొత్తగూడ పోలీసులకు జిల్లా ఎస్పీ ప్రశంసలు




**కొత్తగూడ తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇమ్మడి రాజకుమార్ వారి టీం ను ప్రశంసించారు ఇటీవల మండలంలో యూరియా పంపిణీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, నిర్విరామంగా కష్టపడి రైతులకు యూరియా సాఫీగా ఇంటికి చేరేలా చేసినందుకు గుర్తుగా సిబ్బంది అందరి తరపున జ్ఞాపికను అందజేశారు. కొత్తగూడ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక స్థానంతో పాటు ప్రశంసించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ మరియు ఉన్నత అధికారులకు కొత్తగూడ పోలీస్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఉపాధ్యాయుని సస్పెండ్ చేయాలి

-బాసర ఎంఈఓపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎన్ఎస్ యూఐ నాయకులు



**ముధోల్:24 అక్టోబర్ (తెలంగాణసేన న్యూస్):** బాసర మండల కేంద్రంలో గత వారం రోజుల క్రితం విద్యార్థిని ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. లైంగికంగా విద్యార్థిని వేధించిన ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలని ఎన్ ఎస్ యూఐ నాయకులు శశికుమార్ శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని ఉపాధ్యాయుడు లైంగికంగా వేధిస్తున్న విషయాన్ని ప్రధానో పాధ్యాయులు(ఎంఈవో) కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని అన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఎంఈఓ పై చర్యలు తీసుకునేలా చేస్తామని అన్నారు. విద్య బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులు ఇలాంటి పనులు చేయడం సరికాదని పేర్కొన్నారు.

# విద్యుత్ ఫిర్యాదుల వేదికలో ముధోల్ సమస్యలపై వినతి



**ముధోల్:24 అక్టోబర్ (తెలంగాణ సేన న్యూస్) :** నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం ముధోల్ గ్రామస్తులు విద్యుత్ వినియోగదారుల పరిష్కార సమస్య వేదిక తెలంగాణ ఉత్తర విద్యుత్ చైర్ పర్సన్ ఎరుకల నారాయణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముధోల్ లోని కోలి గల్లి,ధనగర్ గల్లి కూడల్లో కొన్ని యేళ్ళుగాపేరుకుపోయిన వైర్ లైన్ లో ఉండడంవల్ల విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ముఖ్యంగా పండుగ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడం తో ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. 17 వార్డులు కలిగి ముధోల్ గ్రామం ఉందని గ్రామంలో సమస్య ఏరియాలో కరెంట్ తీసి మిగతా ఏరియాలో విద్యుత్ ను యధావిధిగా కొనసాగించే విధంగా చూడాలన్నారు. గత కొన్నేళ్లుగా పేరుకుపోయిన ఇనుప స్తంభాలను తొలగించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ లైన్ లో ఇండ్ల పైనుండి ఉన్నాయని ఎంతో ప్రమాద భరితంగా దర్శనమిస్తున్నాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కాలనీలో ఇప్పటివరకు సర్వీస్ వైర్లు స్తంభానికి చాలా దూరం ఉండడంతో వాటిని కూడా ఏర్పాటుచేసి కాలనీవాసులకు న్యాయం చేయాలన్నారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ ఉప సర్పంచ్ మోహన్ యాదవ్, బీజేపీ నాయకులు తాటివార్ రమేష్, రూమోల్ల జీవన్ లు ఉన్నారు.

## ఉపాధి హామీ దినములను సద్వినియోగం చేసుకోండి



**తెలంగాణ సేన న్యూస్ మిడ్జిల్ :** మిడ్జిల్ మండల రాణి పేట గ్రామంలో ఉపాధి హామీ గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం రాణి పేట గ్రామ పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది ఉపాధి కూలీలు తమ పొలాల్లో మామిడి తోటలు చాలా లాభదాయకము మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు



**బాసర:అక్టోబర్ 24, తెలంగాణ సేన న్యూస్.: నిర్మల్ జిల్లా :** పవిత్రమైన పుణ్యక్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకోవడానికి నలుమూల భక్తులు తరలివచ్చారు తెలంగాణ. ఆంధ్రప్రదేశ్. మహారాష్ట్ర. వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు . అనంతరం మహిళలు నది తీరాన గోదారమ్మ తల్లికి కార్తీకదీపం వెలిగించారు . అనంతరం ఒకకొకరు పసుపు కుంకుమలు నాయనలు ఇచ్చుకున్నారు . భక్తులు శ్రీ శ్రీ సూరే్య శ్వర ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు భక్తులు నిర్మించారు . అనంతరం సరస్వతి అమ్మవారి ఆలయానికి బారులు తీరారు అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టిందని భక్తులు తెలియజేశారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ అంజనీ దేవి. ఆలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

# స్వర్ణగిరి దేవాలయంలో వంగపల్లి అంజయ్య స్వామి దంపతుల షష్టిపూర్తి వేడుకలు

ఘనంగా ఆయుష్మ హెూమం, సామూహిక షష్టిపూర్తి మహెూత్సవం



**తెలంగాణ సేన న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ స్వర్ణ గిరి దేవాలయం సంయుక్తంగా నిర్వహించినటువంటి సామూహిక షష్టి పూర్తి కార్యక్రమం ఆయుష్మ హెూమం శుక్రవారం స్వర్ణ గిరి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగింది వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ స్వర్ణగిరి దేవాలయం సృష్టికర్త మానేపల్లి రామారావు సంయుక్త ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఇటీవల 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి విజయలక్ష్మి పుణ్య దంపతులతో పాటు దాదాపు 400 దంపతులు షష్టిపూర్తి మహెూత్సవంలో పాల్గొన్నారు

## రాంపూర్ విద్యార్థిని వంగర గురుకులంలో ఆత్మహత్య...



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది అక్టోబర్ 24 :** హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్రీ వర్షిత అనే పదవ తరగతి విద్యార్థిని హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... వనం తిరుపతి కుమార్తె రాంపూర్ వాసి అయిన ఈ విద్యార్థిని వంగర గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. దీపావళి సెలవుల అనంతరం ఆమె గురువారం పాఠశాలకు తిరిగి వెళ్లింది.ఈ రోజు ఉదయం ఆమె తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి, హాస్టల్లో ఉండలేకపోతున్నాను అని చెప్పినట్లు సమాచారం.దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే వంగర గురుకుల పాఠశాలకు వెళ్లారు. వారు అక్కడికి చేరుకునే సరికే విద్యార్థిని డార్మెంటరీ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. విద్యార్థిని ఆత్మహత్యకు గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో రాంపూర్ గ్రామంలో గురుకుల పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమం,అభివృద్ధి ఫలాలు

శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి.



**తెలంగాణసేన :** నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం: కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని శాలిగౌరారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరం రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులపై,ఎంపీలపై కేటీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడితే తెలంగాణ ప్రజలు సహించరన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేకనే ప్రజలు ఇంటిదగ్గర కూర్చోబెట్టారన్నారు.ప్రజల పక్షాన ప్రతిపక్ష నాయకుడిగా కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ప్రజలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై కేటీఆర్ పదేపదే మాట్లాడడం కాదని, ప్రజా సమస్యలు ఉంటే కేసీఆర్ ను అసెంబ్లీకి రమ్మని ప్రజాస్వామిక బద్ధంగా ప్రజల పక్షాన పోరాటం చేయమని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలపై ఇష్టానుసారంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని,గత బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను,రేషన్ కార్డులను ఇచ్చి పేదింటి కలను సహకారం చేస్తుందని తెలిపారు.పార్టీలకతీతంగా సీఎం సహాయనిధి, ఎల్ఓసి, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందిస్తుందని, గతంలో పేద ప్రజల కు వచ్చే సీఎం సహాయ నిధి చెక్కులను కాజేసిన చరిత్ర బిఆర్ఎస్ కు ఉందన్నారు.రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు రైతాంగానికి సన్నాలకు రూ.500 బోనస్ ను,పేద ప్రజలకు సన్నబియ్యం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం అందిస్తుందన్నారు.

నిరుద్యోగులకు సుమారు 60 వేల ఉద్యోగాలను కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. ప్రజాస్వామిక బద్ధంగా ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులను పెట్టిన చరిత్ర బిఆర్ఎస్ ది అని,కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే పేద ప్రజల పక్షాన నిలిచే పార్టీని,ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజలకు అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తుందని వెల్లడించారు.

# 30 పడకల ఆసుపత్రి భవనాన్ని విశాలమైన ప్రదేశం లోనే నిర్మించాలి



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండల కేంద్రం లోని అంగడి ప్రాంగణం లో నిర్మించ తలపెట్టిన 30 పడకల ఆసుపత్రి భవనాన్ని గతంలో కేటాయించిన ఎంపీడీఓ కార్యాలయం ముందు ఉన్న స్థలం లోనే నిర్మించాలని బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ.నవీన్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి మురళి డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు కొత్తగూడ మండల కేంద్రం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంగడి కేంద్రం యొక్క స్థలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం తగదని దానిని విశాలమైన ప్రాంతం లోనే నిర్మించాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా అన్ని వైద్య సదుపాయాలతో, నాణ్యతతో కూడిన ఆసుపత్రి భవన నిర్మాణం జరగాలని బీజేపీ పార్టీ కోరుకుంటుందని అంతే కానీ అభివృద్ధి కీ మా పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ఆలా కాకుండా ఒంటెద్దు పోకడతో ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ పరిధిలో ని అంగడి స్థలాన్ని గ్రామ సభ తీర్మానం లేకుండా, ప్రజలను విచారించకుండా ఆసుపత్రి కు శంకుస్థాపన చెయ్యడం సిగ్గుచేటు అని అన్నారు.ఎవరు అధికార పార్టీ తప్పులను ఎత్తి చూపితె వారిపై భౌతిక దాడులు చెయ్యడం హేయమైన చర్య అని,ఇలాంటి చర్యలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఎంపీడీఓ కార్యాలయం పరిధిలోని స్థలం లో ఇతర కార్యాలయాలు నిర్మాణానికి లేని అడ్డంకులు ఈ ఆసుపత్రి నిర్మాణానికి వస్తున్నాయని అని అనడం ఈ ప్రభుత్వం యొక్క అసమర్ధతకు నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమం బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి,వజ్జ రవి, బీజేపీ సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గుగులోత్ స్వామి నాయక్, గుగులోత్ రూప్లా నాయక్,చేవ్వ రాంచందర్,బాధవత్ లక్ష్మణ్ నాయక్,బోడ సుమన్ నాయక్,పుల్స%శ్% భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే



**తెలంగాణ సేన న్యూస్ జడ్చర్ల :** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి గారు మాట్లాడుతూ, “ఈ దుర్ఘటన ఎంతో బాధాకరం. బాధిత కుటుంబాల వెన్నంటి ప్రభుత్వం నిలుస్తుందని, గాయపడిన వారికి సముచిత వైద్యం అందేలా చూడాలని సంబంధిత అధికారులను కోరినట్లు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ

ఘనంగా ఉత్తునూరి సంపత్ గుప్తా జన్మదిన వేడుకలు



**తెలంగాణ సేన :**సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ శుక్రవారం 5 వ సంవత్సరం 116 వ రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని అన్నారు,మనం ఫౌండేషన్ మాజీ చైర్మన్ ఉత్తునూరి సంపత్ గుప్తా జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారంతో పాటు అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని, వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న ఉత్తునూరి సంపత్ గుప్తా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ నేతి శ్రీనివాస్,లయన్ దూబకుంట లక్ష్మణ్,కొమరవెల్లి ప్రవీణ్ ,ఆరీఫ్, దోమకొండ సతీష్,వెంకటేష్, నరేందర్ రెడ్డి,మసూద్,రాము,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరోసారి ‘వానగండం’ ఆ జిల్లాలకు మూడు రోజులు వర్షాలే వర్షాలు!

**బంగాళాఖాతంలో అల్పపీడనం - ఈనెల 27న తుఫానుగా మారే అవకాశం - ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు**




**కబురు న్యూస్, హైదరాబాద్:** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇవాళ ఉదయం 5.30 గంటలకు ఏర్పడిన అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్? వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం ప్రస్తుతం అదే ప్రాంతంలో కొనసాగుతోందని తెలిపింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి శనివారం(రేపు) వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని, ఈ వాయుగుండం ఈనెల 26 నాటికి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. ఈనెల 27వ తేదీ ఉదయానికి నైరుతి బంగాళాఖాతం దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో తుఫానుగా బలపడే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు వెల్లడించారు. ఇవాళ దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామంటున్న అధికారి శ్రీనివాసరావుతో ఈటీవీ-ఈటీవీ భారత్? ముఖాముఖి.

‘మాన్సూన్ సీజన్లో అల్పపీడనాలు నెలకు రెండు మూడు ఏర్పడటం సహజమే. ఈ అల్పపీడనాలు కోస్టుకు దగ్గరగా మాత్రమే ఏర్పడి కేవలం వాయుగుండంగా మాత్రమే ఏర్పడతాయి. ఈనెల 16వ తేదీన నాటికి మాన్?సూన్? విండ్? పూర్తిగా ఉపసంహరణ జరిగిపోయి నార్త్-ఈస్ట్ మాన్సూన్ ప్రవేశించింది. ఈ సమయంలో ఇలాంటి అల్పపీడనాలు ఏర్పడినట్లు అయితే అవి సైక్లోన్స్?గా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం ఏర్పడిన అల్పపీడనం ఏంటంటే రేపటికి వాయుగుండంగానూ, ఎల్లుండికి తీవ్ర వాయుగుండంగానూ, ఈనెల 27వ తేదీ నాటికి తుఫానుగా మారే అవకాశం ఉంది. అండమాన్? నికోబార్ దీవుల ప్రాంతంలో అల్పపీడనాలు ఎక్కువగా ఏర్పడతాయి. అని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక : ప్రస్తుతం ఈ అల్పపీడన ప్రభావంతో గత రెండు, మూడు రోజులుగా వర్షాలు కురిశాయని ఆయన చెప్పారు. ఇవాళ కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. దక్షిణ తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మహబూబ్?నగర్?, నాగర్? కర్నూల్?లకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈజిల్లాల్లో 7 సెం.మీ. నుంచి 12 సెం.మీ. వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. హైదరాబాద్?లో కూడా కొద్దిపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈనెల 25, 26వ తేదీల్లో అక్కడక్కడ కాస్త జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈనెల 27 తర్వాత అల్పపీడనం తీరం దాటిన తర్వాత దాని ప్రభావం తెలంగాణపై పడుతుంది.. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోస్తరు వర్షం : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా మోస్తరు వర్షం కురిసింది. దీంతో అక్కడ వాతావరణం చల్లబడింది. చల్లని గాలులతో కూడిన వర్షం సంభవించడంతో పాటు యాదగిరిగుట్ట పట్టణంలో రెండు గంటల పాటు వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రహదారులు జలమయం అయ్యాయి. లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులు వర్షంలో తడిసిపోయారు. మండల పరిధిలోని గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, కుంటల్లో వర్షం నీరు చేరింది. యాదగిరిగుట్ట, ఆలేరు, రాజపేట, మోటకొండూరు, తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో వర్షం కురిసింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 25 - 10 - 2025

# చంద్రబాబుకు హైదరాబాద్‌తో సంబంధమే లేదు.. కేసీఆర్‌తోనే అభివృద్ధి



వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 20 ఏళ్ల పాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీక నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ శంకు స్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని ఆరోపించారు.తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్) రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు.కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు. టీడీపీ హయాంలో ఒక్క డీఏ ఇవ్వలేదని అన్నారు.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదు

**నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు: సీఎం చంద్రబాబు**

**కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

**మృతుల కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశాలు**

**గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచన**

**రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీలకు నిర్ణయం**

**నిర్లక్ష్యమే కారణమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ యాజమాన్యాలకు హెచ్చరిక**

**ప్రమాదానికి గురైన బస్సుపై పూర్తి నివేదిక కోరిన ముఖ్యమంత్రి**





కర్నూలు సమీపంలో జరిగిన ప్రైవేట్ బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై ఆయన శుక్రవారం ఉన్నతస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రమాదం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, తక్షణమే సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశారు.ప్రమాదంలో మరణించిన వారి వివరాలను వెంటనే గుర్తించి, వారి కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన, నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని వైద్యారోగ్య శాఖకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ ప్రమాదం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లోనూ బస్సుల సాంకేతిక పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ట్రావెల్స్ యాజమాన్యాలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని విచారణలో తేలితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల భద్రతకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు. ప్రమాదానికి గురైన బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వంటి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అధికారులను కోరారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా అందిస్తామని ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. అధికారులు ఇప్పటికే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజల ప్రాణ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాదంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవిత స్పందన

**హైదరాబాద్-బెంగళూరు బస్సులో 20 మంది సజీవ దహనంపై ఆవేదన**

**మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్**

**మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



కర్నూలు సమీపంలో జరిగిన ఘోర బస్సు అగ్నిప్రమాదం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతై 20 మంది ప్రయాణికులు సజీవ దహనం కావడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. ఇలాంటి దురదృష్టకర ఘటన జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు కూడా ఈ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 20 మందికి పైగా ప్రయాణికులు మరణించడం దిగ్భ్రాంతికరమని కేటీఆర్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు హరీశ్ రావు సానుభూతి ప్రకటించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంఘటనపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన కవిత, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. “బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను” అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కష్టకాలంలో బాధిత కుటుంబాలకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేశ్**

**నలుగురి మృతితో గోళ్లవారిపల్లి గ్రామంలో విషాదఛాయలు**



కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం అనేక కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లిలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు. గొల్ల రమేశ్‌తో పాటు ఆయన భార్య పిల్లలు మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేశ్ పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. నలుగురు కుటుంబ సభ్యులు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.‘దురదృష్టకరమైన రోజు. ఉదయగిరి నియోజకవర్గం నెల్లూరు జిల్లా వింజమూరు మండలం గొల్లవారిపల్లి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడం దురదృష్టకారం. కర్నూలులో బస్సు ప్రమాద ఘటన అందరినీ కలిచి వేసింది. ఎంతో మంది కుటుంబాలు ఈ ఆక్సిడెంట్ బారిన పడ్డారు. డీఎన్ఏ పరీక్షలు కోసం కుటుంబ సభ్యులను డిపార్ట్‌మెంట్ సిబ్బంది అక్కడికి తీసుకెళ్లానున్నారు. ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపడుతుంది. ఈ కుటుంబానికి అండగా ఉంటాను.’ - ఎమ్మెల్యే కాకర్ల సురేశ్.ఈ ప్రమాదంలో వింజమూరు మండలం గోళ్లవారిపల్లికి చెందిన గొల్ల రమేశ్ (35), అనూష (30), మన్విత (10), మనీశ్ (12) మృతి చెందారు. బంధువులు ఘటనా స్థలికి చేరుకున్నారు. 15 ఏళ్లుగా బెంగళూరులోని ప్రైవేట్ కంపెనీలో రమేశ్ ఉద్యోగం చేస్తున్నారు. కంపెనీ ట్రిప్పులో భాగంగా కుటుంబసభ్యులతో కలిసి రమేష్ హైదరాబాద్ వెళ్లారు. తిరిగి వెళుండగా, కర్నూలు జిల్లా ప్రమాదంలో మృతిచెందారు. నలుగురి మృతితో గోళ్లవారిపల్లి గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగిన విషయం తెలిసిందే. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం వేకువజామున ఈ ఘటన జరిగింది. బస్సు బైక్‌ను ఢీకొట్టిన తర్వాత బైక్ బస్సు కిందకు దూసుకెళ్లడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో పలువురు సజీవ దహనమయ్యారు.

**బస్సు ఫిట్‌గా ఉంది - బైక్ ఢీకొట్టడమే మంటలకు కారణం: రవాణా శాఖ నివేదిక**

సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్: బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మండిపల్లి, అధికారులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల రవాణాశాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు సీఎం ఆదేశించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలన్నారు. గాయపడినవారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యశాఖకు సీఎం సూచనలు చేసారు. ప్రైవేట్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశించారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖను ఆదేశించారు. ప్రమాదానికి కారణంలో నిర్లక్ష్యం తేలితే కఠినచర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక సీఎం కోరారు.

# కర్నూలు బస్సు ఘటనపై స్పందించిన ప్రముఖులు

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముర్ము, మోదీ**

**కర్నూలు బస్సు ఘోర ప్రమాదంపై స్పందించిన రాజకీయ ప్రముఖులు**

**క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష**



కర్నూలు జిల్లాలో ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 20 మందికి పైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఇక, ఈ ఘటనపై ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కూడా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలన్నారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి, ప్రధాని:** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని రాష్ట్రపతి ముర్ము విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విపత్కర సమయంలో నా ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని మోదీ అన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. పీఎం రిలీఫ్ ఫండ్ కింద మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం :** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనను దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. సీఎస్‌తో పాటు ఇతర అధికారులతో సీఎం మాట్లాడి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగమంతా ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. క్షతగాత్రులు, బాధితులకు అవసరమైన సహకారం అందించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. మృతుల సంఖ్య పెరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలన్న పవన్:** కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**విచారం వ్యక్తం చేసిన లోకేశ్:** కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శుక్రవారం తెల్లవారుజామున ప్రైవేటు బస్సు ఇంధన ట్యాంకర్‌ను బైక్ ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి సుమారు 20 మందికి పైగా మృతి చెందారు.

కర్నూలు జిల్లాలో జరిగిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆయన ఘటనాస్థలానికి హుటాహుటిన బయలుదేరి వెళ్లి పరిశీలించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన ఘటన బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సూచించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.

**ఘటనపై ఆరా తీసిన మంత్రి:** బస్సు ప్రమాదంపై మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆరా తీశారు. క్షతగాత్రులకు తక్షణ వైద్య సహాయం అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. దుబాయ్ పర్యటనలో ఉన్న మంత్రి అక్కడి నుంచే జిల్లా అధికారులతో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం కోసం అవసరమైతే హైదరాబాద్‌కు తరలించాలని ఆదేశించారు.చాలామంది ప్రయాణికులు సజీవ దహనం అయ్యారన్న వార్త తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

**విచారం వ్యక్తం చేసిన టీజీ భరత్ :** కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంపై మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు దుబాయ్ పర్యటనలో ఉన్న ఆయన ప్రమాదం విషయం తెలిసిన వెంటనే జిల్లా అధికారులతో మాట్లాడారు. ఘటనలో పలువురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

# మూసారాంబాగ్ వద్ద మూసీపై పాత వంతెన కూల్చివేత

**నిరసన తెలియజేసిన స్థానికులు**

**మూసారాంబాగ్ వద్ద పాత వంతెనను కూల్చివేసిన బల్దియా అధికారులు**

**ఇటీవల వరదలకు పూర్తిగా దెబ్బతిన్న మూసారాంబాగ్ పాత వంతెన**

**హై లెవెల్ బ్రిడ్జి పూర్తయ్యాక కూల్చివేయాల్సిందంటున్న ప్రజలు**



మూసీ నదిపై మూసారాంబాగ్ వద్ద ఉన్న పాత వంతెనను జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) అధికారులు కూల్చివేశారు. ఇటీవల మూసీ వరదలకు పాత బ్రిడ్జి పూర్తిగా దెబ్బతిని రవాణాకు అనుకూలంగా లేకపోవడంతో గత కొన్ని రోజులుగా ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. వరద కారణంగా వంతెనకు బీటలు ఏర్పడటం, రెయిలింగ్ పెచ్చులూడి పోవడం, అక్కడక్కడా ఇనుపరాడ్లు తేలి ప్రమాదకర స్థితిలో ఉండటంతో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు బ్రిడ్జిని పూర్తిగా పరిశీలించి మూసివేశారు.

**రాకపోకలకు అనుమతులు నిలిపివేత :** ట్రాఫిక్ పోలీసులు సైతం బ్రిడ్జిపై రాకపోకలకు అనుమతులు నిలిపివేశారు. ఈ క్రమంలో ముందస్తుగా పాత వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందుజాగ్రత్తగా పూర్తిగా కూల్చివేస్తున్నారు. పాత వంతెన స్థానంలో కొత్తగా మరో బ్రిడ్జి నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం అంబర్ పేట మార్గంలో వెళ్లే వాహనాలను గోల్నాక వంతెన మీదుగా దారి మళ్లించారు. ఓల్డ్ కూల్చివేతతో కాలినడకన వెళ్లే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త వంతెన పూర్తి చేశాకే పాత వంతెన తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

**శిథిలావస్థకు చేరడంతో :** గత రెండేళ్లుగా నూతన హై లెవెల్ వంతెన నిర్మాణం కొనసాగుతోంది. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్‌కు రాకపోకలు సాగించేందుకు ఈ బ్రిడ్జి అనువుగా ఉండేది. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు బ్రిడ్జి పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు జీహెచ్ఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. మూసారంబాగ్ వద్ద చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యాక, పాత బ్రిడ్జిని కూల్చివేస్తే ప్రత్యామ్నాయంగా ఈ బ్రిడ్జి ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు. సంబంధిత ఉన్నతాధికారులు బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేక చొరవ చూపాలని వారు కోరుతున్నారు.

**పనులు ఆపివేయాలని స్థానికుల నిరసన :** అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జ్ కూల్చివేత పనులను నిలిపివేయాలని స్థానికులు నిరసన చేపట్టారు. మూసారాంబాగ్ బ్రిడ్జి నిర్వాహణ లోపం కారణంగానే భారీ వర్షాలకు, వరద తాకిడికి దెబ్బతిన్నదని ఆరోపించారు. మూసారాంబాగ్ బ్రిడ్జ్‌ను కూల్చివేసే పనులను వెంటనే ఆపాలనీ స్థానికులతో పాటు బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా మూసరాంబాగ్ బ్రిడ్జికి పక్కనే నూతనంగా నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేదాకా పాత బ్రిడ్జిని కూల్చవద్దని వారు విన్నవించారు. కూల్చివేత పనులను అడ్డుకున్నారు. బ్రిడ్జి వద్ద మూసి నది దాటాలంటే ప్రత్యామ్నాయ మార్గం చూపించిన తర్వాతే కూల్చివేయాలని నినాదాలు చేస్తూ బ్రిడ్జిపై బైఠాయించి ఆందోళన చేశారు. అంబర్పేట్ నుండి దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారి ఇదే కావడం, ఈ బ్రిడ్జిని కూల్చివేయడంతో మరో ప్రత్యామ్నాయ దారి గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లాలంటే ఐదు కిలోమీటర్లు దూరం పెరుగుతుందని స్థానికులు వాపోయారు. దీంతో పాదచారులకు ఇబ్బంది కలుగుతోందని అన్నారు.

**ముసారాంబాగ్ వద్ద మూసీపై ఓల్డ్ బ్రిడ్జి కూల్చివేత - నిరసన తెలియజేసిన స్థానికులు**

“ఉన్న బ్రిడ్జిలను కూలగొడుతున్నారు. కొత్త వంతెన పనులు మాత్రం చేయడం లేదు. పాత వంతెన కూల్చడం వల్ల చుట్టూ తిరిగి వెళ్లాలంటే రూ.150 ఖర్చుఅవుతుంది. బస్సులు కూడా ఆపడం లేదు. మేము ఈ మార్గంలో వెళతామంటే పోనివ్వడం లేదు. అధికారులు స్పందించాలని కోరుతున్నాం”

# ట్రావెల్స్ ఓనర్లూ.. ఇకపై హత్య కేసులు పెడతాం

**మంత్రి పొన్నం ప్రభాకర్ స్ట్రాంగ్ వార్నింగ్**

**కర్నూలు బస్సు ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర స్పందన**

**నిర్లక్ష్యంగా ఉంటే ట్రావెల్స్ యజమానులపై హత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరిక**

**ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్ లేని బస్సులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ**



ప్రైవేట్ ట్రావెల్స్ యజమానుల నిర్లక్ష్యం కారణంగా ప్రయాణికుల ప్రాణాలు పోతే, ఇకపై వారిపై హత్యా నేరం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ప్రయాణికుల జీవితాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఇటీవల జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆయన ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో జరిగిన దురదృష్టకర ఘటనపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్, ఇన్స్యూరెన్స్, స్పీడ్ నిబంధనల విషయంలో ఏమాత్రం రాజీ పడొద్దని, వాటిని కచ్చితంగా పాటించాలని యజమానులను ఆదేశించారు. రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే, తమను వేధిస్తున్నారని కొందరు యజమానులు ఆరోపిస్తున్నారని, ఆ కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు సరైన వివరాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురైన బస్సు ఒడిశాలో రిజిస్ట్రేషన్ అయిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.రాష్ట్రంలో బస్సు ప్రమాదాల నివారణకు పటిష్ఠమైన చర్యలు తీసుకోబోతున్నట్లు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రైవేట్ బస్సుల మితిమీరిన వేగాన్ని నియంత్రించేందుకు త్వరలోనే ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రవాణా శాఖ మంత్రులతో త్వరలో సమావేశమై, అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో భద్రతా ప్రమాణాలపై చర్చిస్తామని ఆయన తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వ్యవస్థను నియంత్రించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు






దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ఊూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి

చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ణ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలకు పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %జ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.

# సూచీల్లో కొనసాగిన లాభాలు దేశీయ స్టాక్ మార్కెట్లు




లాభాల పరంపర కొనసాగుతున్నది. ఐటీ, టెక్నాలజీ షేర్లకు మదుపరులనుంచిలభించినమద్దతుతోసూచీలుజోరందుకున్నాయి. సెన్సెక్స్ 130, నిఫ్టీ 23 పాయింట్ల ప్రాఫిట్ దేశీయ స్టాక్‌మార్కెట్లలాభాలపరంపర కొనసాగుతున్నది. ఐటీ, టెక్నాలజీ షేర్లకు మదుపరులనుంచిలభించిన మద్దతు తోసూచీలుజోరందుకున్నాయి. ఇంట్రాడేలో 52 వారాల గరిష్ఠ స్థాయికిచేరుకున్న సూచీలకు రష్యాకు చెందిన రెండు చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించడంతో ఈ భారీలాభాలనునిలుపుకోలేకపో యింది. ఈ ఆంక్షల నేపథ్యంలో రిలయన్స్ ఇండస్ట్రీ షేరు ఒక్క శాతానికి పైగా నష్టపోవడం సూచీలపై ప్రతికూల ప్రభావంచూపాయి. దీంతో ఇంట్రాడేలో 900 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్‌చివరకు130.06పాయింట్లలాభంతోసరిపెట్టుకున్న ది. మార్కెట్ ముగిసే సమయానికి సూచీ 84,556.40 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 22.80 పాయింట్లు అందుకొని 25,891.40 వద్ద నిలిచింది. ప్రారంభంలో భారీగా కొనుగోళ్లు జరిపిన మదుపరులు చివర్లో ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతో సూచీలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి..అమెరికా-భారత్ దేశాల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు వాయిదాపడే అవకాశాలుండటం, రష్యా చమురుపై ఆంక్షలు విధించడంతో సూచీలపై ప్రతికూల ప్రభావం చూపాయని దలాల్‌స్ట్రీట్‌వర్గాలు వెల్లడించాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు మళ్లీ పెట్టుబడులు పెడుతుండటం, కార్పొరేట్ల ఆశాజనక ఆర్థిక ఫలితాలు, జీఎస్టీ తగ్గుదలతో వరుసగా ఆరు రోజు కూడా పెరిగింది. ఇన్ఫోసిస్ షేరు 3.86 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌సీఎల్ టెక్నాలజీ, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా షేర్లు కూడా లాభాల్లో ముగిశాయి. కానీ, ఎటర్నల్, అల్ట్రాటెక్, భారతీ ఎయిర్‌టెల్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా ఐటీ 2.36 శాతం, టెక్నాలజీ 1.17 శాతం, బ్యాంకింగ్, మెటల్, ఎఫ్‌ఎంసీజీ రంగ షేర్లు కదంతొక్కాయి.

# వరుసగా ఆరో రోజూ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు



భారత స్టాక్ మార్కెటరుసగా ఆరోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేం లో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు గురువారం కూడా లాభాలతో ముగిశాయి. భారత స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్ల లో వెల్లువెత్తిన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు గురువారం కూడా లాభాలతో ముగిశాయి. అయితే ట్రేడింగ్ చివరలో లాభాల స్వీకరణ జరగడంతో ఇంట్రాడే గరిష్ఠాల నుంచి సూచీలు కిందకు దిగొచ్చాయి. ఇవాళ్టి ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 864 పాయింట్ల వరకు లాభపడి 85,290 వద్ద 52 వారాల గరిష్ఠాన్ని తాకింది. కానీ చివరికి 130 పాయింట్ల స్వల్ప లాభంతో 84,556 వద్ద ముగిసింది. అదేవిధంగా ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా ఇంట్రాడేలో 26,104 స్థాయికి చేరినప్పటికీ చివరకు కేవలం 23 పాయింట్ల లాభంతో 25,891 వద్ద ఫ్లాట్‌గా స్థిరపడింది. ఉదయం వచ్చిన లాభాలను నిఫ్టీ పూర్తిగా కోల్పోయింది. ఐటీ రంగ షేర్లు ఈ ర్యాలీని ముందుండి నడిపించాయి. ఇన్ఫోసిస్ ప్రమోటర్లు రూ.18,000 కోట్ల షేర్ల బైబ్యాక్‌లో పాల్గొనబోమని ప్రకటించడంతో ఆ సంస్థ షేరు ఏకంగా 4 శాతం పెరిగింది. దీనికి తోడు భారత్-అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న వార్తల నేపథ్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టీసీఎస్ షేర్లు కూడా రెండుశాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్ఈ ఐటీ ఇండెక్స్ 2.2 శాతం పెరిగింది. లాభపడిన ఇతర షేర్లలో యాక్సిస్‌బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టైటాన్, టాటా మోటార్స్ ఒక శాతానికి పైగా వృద్ధిచెందాయి. మరోవైపు ఎటర్నల్ 3 శాతంతో టాప్ లూజర్‌గా నిలువగా, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు 1నుంచి2శాతంమధ్యనష్టపో యాయి. అయితే బ్రాడర్ మార్కెట్‌లో సెంటిమెంట్‌బలహీనంగానే ఉంది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.2 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం చొప్పున క్షీణించాయి. ఇదే సమయంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదరవచ్చన్న ఆశలతో రూపాయి బలపడింది. డాలర్‌తో పోలిస్తే 19 పైసలు లాభపడి 87.82 వద్ద స్థిరపడింది.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు..
# మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్..!



సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకుచర్యలుతీసుకుం టుంది. ఇందులోభాగంగాకొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. సోషల్ మీడియాకంపెనీమెటాఆన్‌లైన్ మోసాలుఅరికట్టేందుకుచర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవెర్నెస్ టూల్స్‌నుప్రారంభించిందిప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులనురక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. యూజర్లుఇప్పుడువాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పదమెస్సేజ్‌లువస్తే..యూజర్‌నుహెచ్చరిస్తుంది. అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌ను సమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకుఎవరుచేర్పించాలోనిర్ణయించడంలోనూసహాయపడుతుంది. ఈ ఏడాది ప్రథమార్థంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.

# పెరిగిన బంగారం, వెండి కొనుగోళ్లు..
# ధరలు భారీగా ఉన్నా డిమాండ్ పెరుగుతుందన్న నిపుణులు..!



ధనత్రయోదశి సందర్భంగా బంగారం, వెండి కొనుగోళ్లు పెరిగాయి. ప్రస్తుతం పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గతేడాదితో పోలిస్తే డిమాండ్ 15శాతం తగ్గే అవకాశం ఉన్నది. ధనత్రయోదశి సందర్భంగా బంగారం, వెండి కొనుగోళ్లు పెరిగాయి. ప్రస్తుతం పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గతేడాదితో పోలిస్తే డిమాండ్ 15శాతం తగ్గే అవకాశం ఉన్నది. హిందూ క్యాలెండర్‌లో ధంతేరాస్‌కు ప్రత్యేకత ఉన్నది. ఈ రోజున చాలా మంది బంగారం కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు తులానికి రూ.1,34,800కి చేరింది. గతేడాది అక్టోబర్ 29న వచ్చిన ధనత్రయోదశి రోజున బంగారం తులం రూ.81,400 ధర పలికింది. ప్రస్తుతం వెండి ధర కిలోకు రూ.1.77లక్షలుగా ఉంది. పండుగల సమయంలో షాపింగ్‌కు సిద్ధంగా ఉన్నట్లు ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (%+జీజ%) చైర్మన్ రాజేష్ రోక్డే పేర్కొన్నారు. విలువ పరంగా బంగారం అమ్మకాలు వార్షికంగా 40 నుంచి 45 శాతం పెరుగుతాయని జీజేసీ అంచనా వేస్తుందని ఆయన పేర్కొన్నారు. సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సువంకర్ సేన్ మాట్లాడుతూ.. బంగారం, వెండి ధరలు భారీగా ఉండడంతో అమ్మకాలను 12శాతం నుంచి 15శాతం వరకు ప్రభావితం చేస్తాయని.. విలువపరంగా 20-25శాతం పెరుగుదల ఉంటుందన్నారు. కొందరు వినియోగదారులు అధిక ధరల సమయంలోనూ బంగారం ధరలు కొనుగోలు చేస్తున్న.. చాలామంది వెండి వైపు.. ముఖ్యంగా బులియన్ వైపు దృష్టి సారిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ధన్‌తేరాస్‌పై బంగారు ఆభరణాల అమ్మకాలు పరిమాణం పరంగా 10 శాతం తగ్గుతాయని జీఏజీ మాజీ అధ్యక్షుడు సన్యామ్ మెహ్రా తెలిపారు. ఆభరణాల దిగుమతులపై నిషేధం కారణంగా గత నెల నుంచి వెండి ధరల పెరుగుదలకు దారితీసిందని చెప్పారు. 2025 నాటికి బంగారం ధరలు అనేక రికార్డు స్థాయిలో గరిష్టాలను చేరినప్పటికీ.. సెప్టెంబర్ చివరి నాటికి రూపాయి విలువలో దాదాపు 51.2 శాతం వార్షిక పెరుగుదల ఉన్నప్పటికీ వినియోగదారుల సెంటిమెంట్, డిమాండ్ సానుకూలంగానే ఉందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఇండియా రీజినల్ సీఈవో సచిన్ జైన్ తెలిపారు. సెప్టెంబర్‌లో భారత్‌లో 902 మిలియన్ డాలర్ల గోల్డ్ ఈటీఎఫ్‌లు నమోదయ్యాయి. ఈ ఏడాది ఆగస్టులో మొత్తం బంగారం దిగుమతులు తొమ్మిది నెలల గరిష్ట స్థాయికి చేరుకుందన్నారు. దీపావళి సందర్భంగా, వివాహాల సీజన్ నేపథ్యంలో ఈ ఏడాది చివరి వరకు బంగారానికి డిమాండ్ కొనసాగుతుందని చెప్పుకొచ్చారు. ఇటీవల రిటైలర్లు నిల్వల విషయంలో జాగ్రత్తగా ఉన్నారని.. వివాహ సంబంధిత డిమాండ్ కొనుగోళ్లను మరింత వేగవంతమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. బంగారం అమ్మకాలకు ఉత్సాహభరితమైన పండుగ సీజన్‌ను సూచిస్తుందని.. అధిక క్యారెట్ బంగారు ఆభరణాల నుంచి డిజిటల్ బంగారం, నాణేలు, ఈటీఎఫ్‌ల వంటి పెట్టుబడి ఉత్పత్తులబంగారం, వెండి కొనుగోళ్లు పెరిగాయి. ప్రస్తుతం పసిడి ధరలు సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే, గతేడాదితో పోలిస్తే డిమాండ్ 15శాతం తగ్గే అవకాశం ఉన్నది. హిందూ క్యాలెండర్‌లో ధంతేరాస్‌కు ప్రత్యేకత ఉన్నది. ఈ రోజున చాలా మంది బంగారం కొనుగోలు చేయడం శుభప్రదంగా భావిస్తారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో బంగారం ధరలు తులానికి రూ.1,34,800కి చేరింది. గతేడాది అక్టోబర్ 29న వచ్చిన ధనత్రయోదశి రోజున బంగారం తులం రూ.81,400 ధర పలికింది. ప్రస్తుతం వెండి ధర కిలోకు రూ.1.77లక్షలుగా ఉంది. పండుగల సమయంలో షాపింగ్‌కు సిద్ధంగా ఉన్నట్లు ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (%+జీజ%) చైర్మన్ రాజేష్ రోక్డే పేర్కొన్నారు. విలువ పరంగా బంగారం అమ్మకాలు వార్షికంగా 40 నుంచి 45 శాతం పెరుగుతాయని జీజేసీ అంచనా వేస్తుందని ఆయన పేర్కొన్నారు. సెంకో గోల్డ్ అండ్ డైమండ్స్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సువంకర్ సేన్ మాట్లాడుతూ.. బంగారం, వరకు, వివిధ రకాల బంగారు ఉత్పత్తులలో కొనుగోళ్లు బలంగా ఉంటాయని భావిస్తున్నారు. బంగారం ధరలు స్థిరంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ.. వినియోగదారుల తేలికైన ఆభరణాల వైపు మళ్లుతున్నారని కామా జ్యువెలరీ మేనేజింగ్ డైరెక్టర్ కాలిన్ షా తెలిపారు. పండుగ సీజన్‌లో 9 నుంచి 18 క్యారెట్ల విభాగంలో ఆభరణాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని షా చెప్పారు. మొత్తం అమ్మకాలలో 18-20 శాతం పెరుగుదల ఉంటుందని ఆశిస్తున్నట్లు వివరించారు.

# సమస్యలున్నాయ్ కానీ.. నిరంతర చెక్
# క్లియరింగ్ సిస్టమ్‌పై ఎన్‌పీసీఐ నిరంతర చెక్

క్లియరింగ్ వ్యవస్థలో కొన్ని ఆరంభ సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) గురువారం స్పష్టం చేసింది. నిరంతర చెక్ క్లియరింగ్ వ్యవస్థలో కొన్ని ఆరంభ సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) గురువారం స్పష్టం చేసింది. ఈ నెల 4న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈ నిరంతర చెక్ క్లియరింగ్ సిస్టమ్‌ను పరిచయం చేసిన విషయం తెలిసిందే. దీంతో అప్పటిదాకా విడుతలవారీగా చెక్కుల క్లియరెన్స్‌కు రెండు రోజులదాకా పడుతున్న సమయం కాస్తా కొద్ది గంటలకే దిగొచ్చిందిబ్యాంక్‌లో ఏ రోజైతే క్లియరెన్స్ కోసం చెక్ వేస్తామో.. అదేరోజు కేవలం కొద్ది గంటల్లోనే పనైపోతున్నది. అయినప్పటికీ కొందరు కస్టమర్లకు అసౌకర్యం కలుగుతుండటంపట్ల ఎన్‌పీసీఐ విచారం వ్యక్తం చేసింది. అయితే వేగవంతమైన సేవలకు కట్టుబడి ఉన్నామన్న ఎన్‌పీసీఐ.. వీలైనంత త్వరగా సమస్యల్ని పరిష్కరిస్తామన్న భరోసాను ఇచ్చింది. ఆర్బీఐ, భారతీయ బ్యాంకుల సంఘం కలిసి ఏర్పాటు చేసినదే ఈ ఎన్‌పీసీఐ. దేశీయంగా రిటైల్ పేమెంట్స్, సెటిల్మెంట్ సిస్టమ్స్ పర్యవేక్షణ ఎన్‌పీసీఐ బాధ్యతే.

# లాభాల్లో లారస్




ప్రముఖ ఫార్మా సంస్థ లారస్ ల్యాబ్ అంచనాలకు మించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.195 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. ప్రముఖ ఫార్మా సంస్థ లారస్ ల్యాబ్ అంచనాలకు మించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికానికిగాను సంస్థ రూ.195 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 875 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 35 శాతం ఎగబాకి రూ.1,653 కోట్లకు చేరుకున్నది. కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్(సీడీఎంవో) సెగ్మెంట్‌తోపాటు జనరిక్ విభాగం భారీ వృద్ధిని నమోదు చేసుకోవడం కంపెనీకి కలిసొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ చైర్మన్ సత్యనారాయణ చావా మాట్లాడుతూ..గత త్రైమాసికంలో సీడీఎంవో ఆదాయం 53 శాతం ఎగబాకి రూ.518 కోట్లకు చేరుకోవడం వల్లనే లాభాల్లో భారీ వృద్ధి నమోదైందన్నారు. మరోవైపు, రూ.2 విలువ కలిగిన ప్రతిషేరుకు 40 శాతం లేదా 80 పైసలు మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది.

# వరుసగా రెండో రోజూ తగ్గిన గోల్డ్ రేటు..
# రూ.1.26 లక్షల దిగువకు 10 గ్రాముల ధర



గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత కొన్ని రోజులుగా రాకెట్ వేగంతో దూసుకుపోయిన బంగారం, వెండి ధరలు.. అంతే వేగంగా తగ్గుముఖం పడుతున్నాయి. గత వారం ఆల్‌టైమ్ హై రికార్డులతో పరుగులు పెట్టిన రేట్లు.. ఇప్పుడు రివర్స్ గేర్ తీసుకున్నాయి. నేడు వరుసగా రెండో రోజుకూడా బంగారం ధరలు తగ్గాయి.మార్కెట్ వర్గాల ప్రకాం.. గురువారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,880కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,15,390గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,26,030గా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,15,540గా ఉంది. అటు వెండి ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. ఇవాళ హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,74,900గా ఉంది. ఇక బుధవారం ఒక్కరోజే పది గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.5వేల వరకూ తగ్గిన విషయం తెలిసిందే.

# పండుగ సీజన్‌లో ఎక్కువ ఫోన్లు అమ్మింది ఈ కంపెనీయే.. శామ్‌సంగ్, రెడీ మాత్రం కాదు..!



ఈ ఏడాది జులై-సెప్టెంబర్ మధ్య భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా వృద్ధిని నమోదు చేసింది. ఓమ్డియా నివేదిక ప్రకారం.. ఈ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్స్ షిప్‌మెంట్స్ 3శాతం పెరిగి 48.4 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. వీవో 9.7 మిలియన్ యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది జులై-సెప్టెంబర్ మధ్య భారత్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా వృద్ధిని నమోదు చేసింది. ఓమ్డియా నివేదిక ప్రకారం.. ఈ త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్స్ షిప్‌మెంట్స్ 3శాతం పెరిగి 48.4 మిలియన్ యూనిట్లకు చేరుకున్నాయి. వీవో 9.7 మిలియన్ యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. 20శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఆ తర్వాత శామ్‌సంగ్ 6.8 మిలియన్ యూనిట్లతో (14శాతం), షియోమి, ఒప్పో ఒక్కొక్కటి 6.5 మిలియన్ యూనిట్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం ఆపిల్ 4.9 మిలియన్ యూనిట్లతో ఐదోస్థానంలో ఉంది. భారత్‌లో త్రైమాసిక అమ్మకాలను 10శాతం వాటా సొంతం చేసుకున్నది. చిన్న నగరాల్లో ఆపిల్ స్మార్ట్‌ఫోన్ల అమ్మకాలు గణనీయమైన పెరిగాయని నివేదిక పేర్కొంది. పాత ఐఫోన్ మోడళ్లపై ఆఫర్లు, డిస్కౌంట్‌లు వినియోగదారులు కొత్తవి ఫోన్లు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాయని నివేదిక చత్రైమాసికంలో ఇన్వెంటరీ పెరుగుదలకు దారితీసే అవకాశం ఉందని అంచనా వేశారు. గ్రామీణ డిమాండ్ ప్రస్తుతం స్థిరంగా ఉందని, పట్టణ ప్రాంతంలో మందగమనాన్ని భర్తీ చేయడం లేదని పేర్కొన్నారు. రికవరీ బలహీనంగా ఉండడం, ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండటంతో ఈ ఏడాదిలో భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్ స్వల్పంగా తగ్గుదలను నమోదు చేయొచ్చని ఓమ్డియా అంచనా వేసింది.



# బాక్సాఫీస్ సెన్సేషన్‌గా ప్రదీప్.. వరుసగా మూడో సెంచరీతో రికార్డు

కాస్త నెగెటివ్ టాక్ వచ్చిందంటే సినిమా బండి ముందుకెళ్లడం కష్టమే! కానీ ప్రదీప్ రంగనాథన్ మాత్రం మిక్స్‌డ్ టాక్‌నే ఇంజనుగా మార్చుకుని రయ్యిమని బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్నాడు. అతడు ప్రధాన పాత్రలో నటించిన డ్యూడ్ సినిమా ఐదు రోజుల్లోనే సెంచరీ కొట్టేసింది. బ్లాక్‌బస్టర్ దివాళీ సీజన్ అంటూ రూ.100 కోట్ల పోస్టర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. మూడు సినిమాలకు వరుస సెంచరీ సాధించిన హ్యాట్రిక్ హీరోగా ప్రదీప్ చరిత్ర సృష్టించాడు. డ్యూడ్ సినిమాలో మమిత బైజు హీరోయిన్‌గా నటించగా శరత్‌కుమార్ కీలక పాత్ర పోషించాడు. సినిమా ప్రదీప్ రంగనాథన్.. ఎల్‌కేజీ సినిమాకు డైలాగ్స్ రాశాడు. కోమలి సినిమాతో దర్శకుడిగా మారాడు. ఇందులో అతిథి పాత్రలోనూ మెరిశాడు. లవ్ టుడే మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. స్వీయదర్శకత్వం వహించిన ఈ సినిమా వంద కోట్లపైనే వసూళ్లు రాబట్టింది. రెండో సినిమా డ్రాగన్ సైతం సెంచరీ దాటేసి ఏకంగా రూ.150 కోట్ల కలెక్షన్స్ కొల్లగొట్టింది. ముచ్చటగా మూడో సినిమా కూడా సెంచరీ దాటేసింది. మరి డ్యూడ్ ఇంకా ఎన్ని రికార్డులు తిరగరాస్తుందో చూడాలి!



# ఇంటి పేరు మార్చిన హన్సిక

సెలబ్రిటీల సోషల్ మీడియా అకౌంట్లు ఇప్పుడు వారి పర్సనల్ డైరీలు లాగా మారిపోయాయి. చిన్న చేంజ్ కూడా పెద్ద వార్తలకు దారితీస్తుంది. అలాంటి సందర్భంలో స్టార్ హీరోయిన్ హన్సిక మోత్వాని చేసిన పని ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కొంతకాలంగా మ్యారేజ్ లైఫ్‌లో ఇబ్బందులు వచ్చాయనే రూమర్స్ వినిపిస్తున్న సమయంలో, హన్సిక తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో చిన్న మార్పు చేసింది. చాలా మంది దీన్ని విడాకుల రూమర్స్‌తో లింక్ చేశారు. హన్సిక ఈ స్పెల్లింగ్ మార్పు సడెన్ నిర్ణయం కాదని, దీని వెనుక తల్లి మోనా మోత్వాని ఉన్నారని తెలుస్తుంది. తల్లికి న్యూమరాలజీపై విశ్వాసం కలిగివుండటం, ఫ్యూచర్‌కు పాజిటివ్ ఎనర్జీ తెచ్చేలా పేరు మార్చే ఆలోచన చేసినట్టు హన్సిక వివరించింది. తల్లీకూతుళ్ల మధ్య పెద్ద చర్చలు, గొడవలు కూడా జరిగాయని, చివరికి తల్లి చెప్పిన మేరకు ఈ మార్పుకు ఓకే చెప్పానని హన్సిక పేర్కొంది. ఇకపై తనను ఇదే స్పెల్లింగ్‌తో పిలవాలని కోరిన హన్సిక.. మిగతాది నా పర్సనల్ లైఫ్ అంటూ సరదాగా ముగించింది. ఇక హన్సిక, బిజినెస్ మ్యాన్ సోహైల్ ఖతురియాతో 2022 డిసెంబర్‌లో జైపూర్‌లో గ్రాండ్ గా వివాహం చేసుకున్నారు. వారి లవ్ స్టోరీని "లవ్, షాదీ అండ్ డ్రామా" పేరుతో డాక్యు-సిరీస్‌గా కూడా రిలీజ్ చేశారు. అయితే, 2025 నుండి జంట మధ్య గొడవలు జరిగాయని రూమర్స్ మొదలయ్యాయి. హన్సిక తన పెళ్లి ఫోటోలన్నీ ఇన్‌స్టాగ్రామ్ నుండి డిలీట్/ఆర్కైవ్ చేయడం, భర్త సోహైల్ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్‌ను ప్రైవేట్‌లోకి మార్చడం, వారిద్దరూ పండుగల సమయంలో వేర్వేరుగా కనిపించడం ఈ రూమర్స్‌ను మరింత బలపరచింది. వారి విడాకులపై ఇప్పటి వరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక హన్సిక తన కెరీర్‌ను చైల్డ్ ఆర్టిస్ట్‌గా ప్రారంభించింది. "షక లక బూమ్ బూమ్ సీరియల్", "కోయి మిల్ గయా" వంటి సినిమాలతో ప్రారంభించారు.



# పక్కా మాస్ బీట్‌తో 'సూపర్ డూపర్' సాంగ్

'మాస్ జాతర' చిత్రం నుండి ఇప్పటికే విడుదలైన 'తు మేరా లవర్', 'ఓలే ఓలే', 'హుడియో హుడియో' పాటలు శ్రోతలను విశేషంగా ఆకట్టుకొని, సామాజిక మాధ్యమాల్లో ఉర్రూత లూగించాయి. తాజాగా చిత్ర బృందం నాలుగో గీతంగా ఉత్సాహభరితమైన మాస్ పాట 'సూపర్ డూపర్'ను విడుదల చేసింది. రవితేజ మాస్‌కి, శ్రీలీల ఎనర్జీకి తగ్గట్టుగా స్వరపరిచిన ఈ ట్యూన్ అందరినీ కట్టిపడేస్తోంది. 'ఈ చిత్రాన్ని, ఆల్బమ్‌ని మరింతగా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లేలా ఈ 'సూపర్ డూపర్' గీతముంది. రెండు ఉత్సాహభరితమైన పాటలు, ఓ మంచి మెలోడీతో ఇప్పటికే 'మాస్ జాతర' ఆల్బమ్ ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. మునుపటి మాస్ మహారాజా రవితేజను గుర్తుచేసేలా, ఆయనకు మాత్రమే సాధ్యమయ్యే స్వాగ్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీలీల తన అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరోసారి తెరపై వెలుగులు వెదజల్లారు. ఈ గీతాన్ని సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తనదైన శైలిలో అద్భుతంగా స్వరపరిచారు. భీమ్స్ సిసిరోలియోతో కలిసి రోహిణి సోరట్ ఆలపించడం ఈ పాటకు మరింత హుషారుని తీసుకొని వచ్చింది. గీత రచయిత సురేష్ గంగుల అందరూ పాడుకునేలా ఉల్లాసభరితమైన సాహిత్యాన్ని అందించి ఆకట్టుకున్నారు' అని చిత్ర యూనిట్ తెలిపింది. తెలుగులో ఎన్నో విజయవంతమైన చిత్రాలకు రచయితగా పనిచేసిన భాను భోగవరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఈనెల 31న విడుదల కానుంది.

# 'టాక్సిక్' షూటింగ్‌కు బ్రేక్




గత కొద్ది కాలంగా హీరోలు నిర్మాతలుగా, దర్శకులుగా రాణిస్తున్నారు. తమ సినిమాలను తామే తెరకెక్కించుకుంటూ రిస్క్ తీసుకుంటున్నారు. ముందుగా డైరెక్టర్లు ఫిక్స్ చేసుకున్నప్పటికీ షూటింగ్ దశలో ఉన్నప్పుడు పలు మనస్పర్థలు తలెత్తడంతో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకుంటున్నారు. దీంతో షూటింగ్‌లు ఆగిపోతున్నాయి. తాజాగా, యష్ హీరోగా చేస్తున్న 'టాక్సిక్' సినిమా విషయంలోనూ ఇలాంటి సమస్యలే తలెత్తినట్లు సమాచారం. దీంతో షూటింగ్ మధ్యలోనే ఆపేసినట్లు టాక్. ఈ సినిమాను తెరకెక్కిస్తున్న గీతూ మోహన్ దాస్ 'టాక్సిక్' నుంచి తప్పుకున్నట్లు టాక్. ఇప్పటివరకు ఆమె తీసిన ఫుటేజ్ చూసి యష్ నిరాశ పడినట్లు తెలుస్తోంది. అది నచ్చకపోవడంతో రిషూట్స్ చేస్తున్నారట. అయినా యష్ సంతృప్తి చెందక పోవడంతో పాటు షూట్ డిలే చేస్తున్నాడట. దీంతో ఇదంతా నచ్చక గీతూ తప్పుకోగా.. యష్ మెగా ఫోన్ పట్టబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మిగిలిన సినిమాను తెరకెక్కించే పనిలో పడ్డారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ యష్ రిస్క్ తీసుకోబోతున్నాడా? హిట్ అందుకుంటాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హీరో విశాల్ సైతం ఇలాగే చేస్తున్నాడు. 'మకుటం' తెరకెక్కిస్తున్న దర్శకుడు రవి అరసుతో మనస్పర్థలు తలెత్తడంతో ఆయన ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నాడు. ఇక మిగిలిన సినిమా విశాల్ దర్శకత్వంలో రాబోతుంది. ఇక ఆయనను ఫాలో అవుతూ యష్ కూడా 'టాక్సిక్' విషయంలో రిస్క్ తీసుకోబోతున్నాడు.

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్ న్యూస్.. ఫౌజీలో కన్నడ భామ



గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి 'ఫౌజీ ఒకటి. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ఇమాన్వీ ప్రభాస్‌కు జోడీగా నటిస్తోంది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఫౌజీ ఫస్ట్ లుక్ విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాలో నటిస్తున్నట్టు షేర్ చేసింది చైత్ర జే అచర్. సప్త సాగరదాచె ఎల్లో, 3 బీహెచ్‌కే సినిమాల్లో నటించింది. హనురాఘవపూడి అద్భుతమైన క్రియేషన్ ఫౌజీ అని చెప్పింది చైత్ర జే అచర్. ఈ బ్యూటీ సర్‌ప్రైజ్ అప్‌డేట్ షేర్ చేసి ప్రభాస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824432